


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
PEN POWER TELUGU DAILY
ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 294 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 30 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :294 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 30 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur



## హనీమూన్ పూర్తయింది... ఇక కష్టపడి పనిచేద్దాం

- 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంపై టీడీపీ విస్తృత స్థాయి సమావేశం
- నెల రోజుల పాటు ఇంటింటి ప్రచారం చేయాలని కార్యకర్తలకు లోకేష్ పిలుపు
- ఏడాది పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని సూచన
- జూలై 5 నాటికి పార్టీ సంస్థాగత కమిటీల నియామకం పూర్తి చేయాలని ఆదేశం
- కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని నేతలకు స్పష్టం
- సీనియర్లు, యువత సమన్వయంతో పార్టీని బలోపేతం చేయాలని దిశానిర్దేశం

పెన్ పవర్ డెస్క్:కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపా లనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నెల రోజుల పాటు ప్రతి ఇంటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపుని చ్చారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహిం చిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

వివరాలు 2లో..

# నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది!

- ప్రభుత్వ వార్షికోత్సవం సందర్భంగా 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం
- నెల రోజుల పాటు ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యేలు, ఎంపీలకు చంద్రబాబు ఆదేశం
- మనం చేసిన మంచి పనులను వివరిస్తూనే, వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపు
- ప్రతి ఎమ్మెల్యే పనితీరుపై సర్వేలు చేయిస్తున్నా.. బాగోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక
- తప్పులు పునరావృతం కావొద్దని, 2029 గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచన
- రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులతో ప్రమాదమని తీవ్ర విమర్శలు



పెన్ పవర్ డెస్క్:ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో ప్రతిపక్ష వైసీపీ పన్నుతున్న కుట్రలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా, నెల రోజుల పాటు ప్రజల్లో విస్తృతంగా పర్యటించాలని ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పరిశీలకులతో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడు గు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు.

**తప్పులు రిపీట్ చేయొద్దు!**

గతంలో తాము చేసిన తప్పులు పునరావృతం కాకూడదని చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది... అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. "2014లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశాం. కానీ, వాటిని ప్రజల్లోకి సరిగా తీసుకెళ్లలేక పోయాం, రాజకీయం మరిచిపోయాం. చాపకింద నీరులా టీడీపీపై అబద్ధాలను ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారు. వివేకానందరెడ్డి హత్యే దీనికి పెద్ద ఉదాహరణ. గుండెపోటు అని మొదట ప్రచారం చేసి, ఆ తర్వాత నాటకాలు ఆడి ప్రజల సానుభూతి పొందారు. కోడికత్తి డ్రామా, ఎన్నికల ముందు గులకరా యి డ్రామా వంటివి వారి కుట్ర రాజకీయాలకు నిద ర్శనం. ఇలాంటి దుష్ప్రచారాలను తేలిగ్గా తీసుకోవద్దు. మనం చేస్తున్న మంచిని ఎంత బలంగా వివరిస్తామో, వారి కుట్రలను కూడా అదే స్థాయిలో ప్రజలకు వివరించాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్రజలకు అందుబాటులో ఉంటే ఆదరిస్తారు... లేకుంటే టాటా చెప్పేస్తారు**

ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండడం ప్రాముఖ్యతను చంద్రబాబు నొక్కిచెప్పారు. "పనిచేయడం ఒక ఎత్తయితే, జనానికి అందుబాటులో ఉండటం మరో ఎత్తు. ప్రజల్లోకి వెళ్లడానికి

వివరాలు 2లో..

### చంద్రబాబుపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శనాస్త్రాలు



- కేటీఆర్ ఉద్యమం నుంచి వచ్చారు, చంద్రబాబులా దొడ్డిదారిలో రాలేదన్న ప్రవీణ్ కుమార్
- కేటీఆర్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తుంటే చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్న
- ఇప్పుడు మహా న్యూస్‌పై దాడిని ఖండిస్తూ నేతల గగ్గోలు పెడుతున్నారని ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చం ద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సహా పలువురు నేతలు ద్వంద్వ ప్రమాణాలు పాట ిస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కేటీఆర్ విషయం లో ఒకలా,

వివరాలు 2లో..

## మహా న్యూస్ పై దాడి... గెల్లు శ్రీనివాస్ అరెస్ట్... మధుసూదనాచారి, బాల్క సుమన్ పై కేసు



- హైదరాబాద్‌లోని మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి
- బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్ట్
- అరెస్టును అడ్డుకున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి, నేత బాల్క సుమన్‌పై కేసు
- దాడి వెనుక బీఆర్ఎస్ ఉందని ఆరోపించిన కాంగ్రెస్
- ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని ప్రస్తావిస్తూ బీఆర్ఎస్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు
- దాడికి ముందు ఛానల్‌ను విమర్శిస్తూ కేటీఆర్ సోషల్ మీడియా పోస్ట్

వివరాలు 2లో..

## విద్యావ్యవస్థ అస్తవ్యస్తం... ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ

- ఈసెట్ కౌన్సెలింగ్‌లో తీవ్ర జాప్యం అంటూ ప్రభుత్వంపై విరుచుకుపడిన జగన్
- ఫలితాలొచ్చి 45 రోజులైనా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాలేదని విమర్శ
- "అమాత్యా మేలుకో, పప్పూ నిద్ర వదులు" అంటూ ఘాటు వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభు త్వం విద్యావ్యవ స్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, అందుకు ఏపీ ఈసెట్ అడ్మిషన్ల ప్రక్రియలో జరుగుతున్న తీవ్ర జాప్యమే నిదర్శనమని

వివరాలు 2లో..



## మాకు మంత్రి పదవులు ముఖ్యం కాదు.. ప్రజా సేవ ముఖ్యం



పెన్ పవర్ డెస్క్:తమకు మంత్రి పదవులు ముఖ్యం కాదు ప్రజా సేవే ముఖ్యమన్నారు మంత్రి వివేక్ వెంకట స్వామి. కాకా ఫ్యామిలీకే మూడు సీట్లు ఇచ్చారని విమర్శలు చేయడం సరికాదన్నారు. తమకు ప్రజాధరణ ఉంద కాబట్టే మూడు సీట్లు గెలిచామని చెప్పారు వివేక్. హైదరాబాద్ లో భీం సైనిక్ ఫౌండేషన్ సమ్మేళనంలో మంత్రి వివేక్ కు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. కాకా వెంకటస్వామి పేదల కోసమే ఎప్పుడూ ఆలోచించేవారు. కాకా ఏది ఆలోచిం చేవారో అదే చేసేవారు. ఆ రోజుల్లనే కాకా అన్నపూర్ణ క్యాంటీన్లు పెట్టారు. 27 వేల మంది కార్మికులకు ఇంటి స్థలాలు ఇప్పించారు. ప్రైవేట్ సెక్టార్ లో పెన్షన్ తీసుకొచ్చింది కాకానే. కాకా అడుగు జాడల్లోనే మేం నడుస్తున్నాం.

వివరాలు 2లో..

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం వెనుక కుట్రకోణం?

- ఎయిరిండియా విమాన ఘటనపై కుట్ర కోణంలోనూ దర్యాప్తు
- విదేశాలకు బ్లాక్‌బాక్స్ పంపబోమని స్పష్టం చేసిన కేంద్రం
- రెండు ఇంజిన్లు ఒకేసారి ఆగిపోవడం అరుదైన ఘటన అన్న మంత్రి
- మూడు నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి నివేదిక వెల్లడి
- దేశంలోని 33 డ్రీమ్‌లైనర్ విమానాలకు క్షుణ్ణంగా తనిఖీలు
- డీజీసీఏలో 419 టెక్నికల్ పోస్టుల భర్తీకి చర్యలు



పెన్ పవర్ డెస్క్:ఎయిరిండియాకు చెందిన ఏఐ 171 వి మానం అహ్మదా బాద్ లో దుర్ఘటనకు గురై 260 మంది మృతి చెందడం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిం ది. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఈ విమానం టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాలకే ఓ మెడికల్ కాలేజీ హాస్టల్ పై కుప్పకూ లింది. అయితే ఈ ప్రమాదం వెనుక కుట్రకోణం ఉండే

వివరాలు 2లో..



## మమ్మల్ని పట్టుకోలేరు...

### బీజేపీ ఎంపీ రఘునందన్ కు మరోసారి బెదిరింపులు

- బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుకు మరోసారి బెదిరింపు కాల్స్
- 'ఆపరేషన్ కగార్' ఆపాలంటూ ఆగంతకుల డిమాండ్
- ఏపీ మావోయిస్టు కమిటీ పేరుతో ఇంటర్నెట్ ద్వారా ఫోన్లు
- హైదరాబాద్‌లోనే ఐదు బృందాలున్నాయని హెచ్చరిక
- ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఘటన.. పోలీసులకు ఫిర్యాదు
- కొద్ది రోజుల క్రితమే ఓసారి హెచ్చరికలు.. అదనపు భద్రత ఏర్పాటు

వివరాలు 2లో..

## ఇక మీకు రఫా రఫానే..

### పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి మాస్ వార్నింగ్!



- తాడిపత్రిలో మరోసారి భగ్గుమన్న రాజకీయ వైరం
- తాను మూడు రోజులు ఊళ్లో ఉండటం లేదని జేసీ ప్రకటన
- నీ ఇల్లు కూలగొట్టేస్తారేమో అంటూ వ్యాఖ్యలు
- తన శత్రువు పెద్దారెడ్డే కానీ వైసీపీ కార్యకర్తలు కాదన్న జేసీ
- తన పోరాటం చట్టబద్ధంగానే ఉంటుందని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు.

వివరాలు 2లో..

## హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడ పార్కులో ఆక్రమణలు తొలగించిన హైడ్రా.. దశాబ్దాల పోరాటం హైడ్రాతో రోజుల్లో పరిష్కారం

పెన్ పవర్ డెస్క్:హైదరాబాద్ లో ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతోంది హైడ్రా. ప్రభు త్వ స్థలాలు, చెరువులపై ఆక్రమణలను ఎక్కడికక్కడ కూల్చేస్తూ దూకుడు ప్రదర్శిస్తోంది హైడ్రా. ఈ క్రమంలో ఆదివారం ( జూన్ 29 ) హైదరాబాద్ లోని మధురానగర్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఎల్లారెడ్డిగూడ పార్కులో ఆక్రమణలను తొలగించింది హైడ్రా. ఆక్రమణలు తొలగించి 1533 గజాల విస్తీర్ణంలో పార్కును అందుబాటులోకి తెచ్చింది హైడ్రా. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. స్థానిక సాయి సారధి నగర్ లేఔట్ లో 1961 నుంచి ఆక్రమణలు ఉన్నాయని.. సాయి సారధీనగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

వివరాలు 2లో..



# మహా న్యూస్ పై దాడి... గెల్లు శ్రీనివాస్ అరెస్ట్... మధుసూదనాచారి, బాల్క సుమన్ పై కేసు

హైదరాబాద్‌లోని ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ 'మహా న్యూస్' కార్యాలయంపై జరిగిన దాడి ఘటనలో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ దాడికి సంబంధించి బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను ఆదివారం అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు. అంతేకాకుండా, ఆయన అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ సీనియర్ నేతలు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ ఎంపీ బాల్క సుమన్‌పైనా కేసు నమోదు చేశారు.

### పోలీసుల విధులకు ఆటంకం

శనివారం జూబ్లీహిల్స్‌లోని మహా న్యూస్ కార్యాలయంపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను అరెస్ట్ చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు వెళ్లారు. ఆ సమయంలో మధుసూదనాచారి, బాల్క సుమన్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఆరోపిస్తూ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో వారిపై మరో కేసు నమోదు చేశారు. దాడి ఘటనలో నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసులు బుక్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

### దాడిని ఖండించిన కాంగ్రెస్

ఈ దాడిని అధికార కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం మహా న్యూస్ కార్యాలయాన్ని సందర్శించి, జర్నలిస్టులు, సిబ్బందికి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ దాడి వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందని ఆరోపించారు. తమ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ పాపం బయటపడుతుందనే భయంతోనే బీఆర్ఎస్ ఇలాంటి దాడులకు పాల్పడుతోందని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరిగే అవకాశం లేదని, ఈ అంశంపై కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.

"రాజకీయ నాయకుల ఫోన్లే కాకుండా, వారి కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, మహిళా అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. దీనివల్ల ఎన్నో కుటుంబాల్లో చిచ్చు పెట్టారు," అని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత మీడియాకు ఉందని, తమపై పెయిడ్ ఛానళ్లలో ఎన్నో వ్యతిరేక కథనాలు వచ్చినా తాము ఎప్పుడూ భౌతిక దాడులకు దిగలేదని ఆయన స్పష్టం చేశారు. కేటీఆరే స్వయంగా గూండాలను రెచ్చగొట్టి దాడులు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

### జర్నలిస్టుల ముసుగులో... అంటూ కేటీఆర్ సోషల్ మీడియా పోస్ట్

దాడి జరగడానికి ముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సదరు ఛానల్ ప్రసారం చేసిన ఒక బులెటిన్‌ను విమర్శిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. "జర్నలిస్టుల ముసుగులో ఉన్న కొందరు నీచులు గత కొన్ని నెలలుగా నాపైనా, మా పార్టీ నాయకత్వంపైనా విషం చిమ్ముతున్నారు. వారి అభిప్రాయాలను నేను పట్టించుకోను. కానీ, పదేపదే వ్యక్తిత్వ హననానికి పాల్పడటం నా కుటుంబం, స్నేహితులు, పార్టీ శ్రేణులను బాధిస్తోంది. ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. ఈ వ్యవస్థీకృత దాడుల వెనుక ఎవరున్నారో నాకు బాగా తెలుసు, వారితో తగిన రీతిలో వ్యవహరిస్తాను" అని కేటీఆర్ తన పోస్టులో హెచ్చరించారు. ఈ పోస్ట్ చేసిన కొద్దిసేపటికే దాడి జరగడం గమనార్హం.

## ఎడిటర్ వ్యూ

# దారికొస్తారా?

పనితీరు పై పెదవి విరుపు.. ఎమ్మెల్యేలపై చంద్రబాబు ఆగ్రహం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేల పనితీరుపై చాలా వరకూ అసంతృప్తిగా ఉన్నారని తెలిసింది. ఎక్కువ మంది ఎమ్మెల్యేలు జనాగ్రహాన్ని ఎదుర్కొంటున్నట్లు వివిధ సర్వేల ద్వారా నివేదికలు తెప్పించుకున్న చంద్రబాబు నేడు ఎమ్మెల్యేలకు క్లాస్ పీకే అవకాశముందని తెలిసింది. జులై రెండో తేదీ నుంచి ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంపై ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయడానికి రాష్ట్ర పార్టీ విస్తృత స్థాయి సమావేశాన్ని చంద్రబాబు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కార్యక్రమంపై సూచనలు చేయనున్నారు. ప్రభుత్వం ఏడాది కాలం నుంచి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తీసుకెళ్లాలని చంద్రబాబు చెప్పనున్నప్పటికీ ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేసే అవకాశముంది.

### సర్వేలు చేయించి...

అన్ని నియోజకవర్గాల్లో ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా సర్వే చేయించారు. దీంతో పాటు ప్రయివేటుసంస్థ నుంచి కూడా సర్వేలు చేయించారు. అన్నింటిలో ఎమ్మెల్యేలపై ఒకటే వ్యతిరేకత. మద్యం షాపుల్లో దందా. ఉచిత ఇసుకలో దోపిడీ. కాంట్రాక్టు పనుల్లో వైసీపీ నేతలతో లాలూచీ వంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా గత ఎన్నికలలో పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను మరిచిపోయి వైసీపీ కార్యకర్తలకు కమీషన్లకోసం కక్కుర్తి పడి కాంట్రాక్టు పనులను అప్పగిస్తున్నట్లు కూడా ఫిర్యాదులు వస్తున్నాయి. టీడీపీకి గత ఎన్నికల్లో గెలిచిన నియోజకవర్గాల్లో కొందరు సీనియర్ నేతలు గెలిచిన చోట్ల మినహా మిగిలిన చోట్ల దాదాపు పరిస్థితి ఇలాగే ఉందన్న సర్వే నివేదికలు చంద్రబాబును కలవరానికి గురిచేశాయంటున్నారు.

### మళ్లీ టిక్కెట్ కావాలంటే...

ఎమ్మెల్యేలను ఇప్పుడు గాడిలో పెట్టకపోతే ఇక రానున్న కాలంలో మరింత రాటు దేలి పోయి పార్టీ మరింత డ్యామేజీ అవుతుందని భావించిన చంద్రబాబు ఈ సమావేశంలో వారిపై సీరియస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. మళ్లీ టిక్కెట్ కావాలంటే పనితీరు ఆధారంగానే ఎంపిక చేస్తామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇస్తారని అంటున్నారు. పనితీరు బాగాలేకపోయినా, ఆరోపణలతో పాటు ప్రజా వ్యతిరేక ఉన్నట్లు కనిపడితే నిర్దాక్షిణ్యంగా పక్కన పెడతానని కూడా చంద్రబాబు హెచ్చరికలు జారీ చేసే అవకాశముంది. ఇది ఫస్ట్ వార్నింగ్ కింద తీసుకోవాలని, ఏదో అనుకుని ఇలాగే వ్యవహరిస్తే ఎమ్మెల్యేగా ఉన్నా నియోజకవర్గాలకు కొత్త ఇన్ ఛార్జిని ఎంపిక చేస్తానని కూడా చంద్రబాబు సంకేతాలు ఇచ్చే ఛాన్స్ ఉందని అంటున్నారు.

### ఎమ్మెల్యేల వాదన ఇలా...

అయితే ఎమ్మెల్యేలు మాత్రం కార్యకర్తలు వత్తిడి తెచ్చినందుకు తాము మద్యం, ఇసుక వంటి వాటిలో తలదూర్చాల్సి వస్తుందని అంటున్నారు. ఎక్కువ మంది వ్యక్తిగత సమస్యలతో తమ దగ్గరకు వస్తున్నారని, వాటిని పరిష్కరించడం కష్టంగా మారుతుందని చెబుతున్నారు. అలాగే ద్వితీయ శ్రేణి నేతలు కూడా నియోజకవర్గాల్లో ఎవరి యాపారం వారే చేసుకుంటున్నందున తాము కొన్నింటిలో తప్పనిసరి పరిస్థితుల్లో తలదూర్చాల్సి వస్తుందని, మొన్నటి ఎన్నికల్లో గెలుపునకు తామే కారణమన్న అభిప్రాయంతో ఎక్కువ మంది ఉండటంతో వారి కోర్కెలను తీర్చలేకపోతున్నామని కొందరు ఎమ్మెల్యేలు వాపోతున్నారు. మొత్తం మీద ఎమ్మెల్యేల వాదనలో కొంత నిజమున్నప్పటికీ డ్యామేజీ అయ్యేది పార్టీ కాబట్టి వీటి నుంచి ఎలా బయటపడతారన్నది చూడాలి.

## విద్యావ్యవస్థ అస్తవ్యస్తం... ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫలితాలు వెలువడి నెలన్నర రోజులు గడుస్తున్నా ఇంతవరకు కౌన్సెలింగ్ ప్రారంభించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ఠ అని విమర్శించారు. ఈసెట్ ఫలితాలు గత నెల మే 15వ తేదీన వెలువడినా, నేటికీ అడ్మిషన్ల ప్రక్రియపై ఎలాంటి షెడ్యూల్ విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎంత దారుణంగా అస్తవ్యస్తంగా మారిందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని ఆయన అన్నారు. రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానుండగా, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు.

ఈ సందర్భంగా ఆయన "అమాత్యా మేలుకో.. పప్పు నిద్ర వదులు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు.

ఈ ఏడాది ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 34 వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షకు హాజరుకాగా, వారిలో 31,922 మంది అర్హత సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇంతమంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని జగన్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, ఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసి, అడ్మిషన్ల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# ఇక మీకు రఫా రఫానే..

- మొదటి పేజీ తరువాయి

తాను కొన్ని రోజుల పాటు ఊరిలో ఉండటం లేదని, ఈ సమయంలో ఇంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని, లేదంటే కూల్చివేస్తారేమోనని జేసీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. ఇక మీకు రఫా రఫా తప్పదని హెచ్చరించారు.

తాజాగా తన అనుచరులతో మాట్లాడిన జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. "నేను ఊరికి వెళుతున్నా. ఓ మూడు రోజుల్లో నీ ఇంటిని ప్రొక్లైనర్ పెట్టి కూల్చేస్తారేమో.. కాపాడుకో పెద్దారెడ్డి. నీకోసమే కాచుకుని ఉన్నారు" అంటూ బహిరంగంగా హెచ్చరించారు. తన కార్యకర్తలు తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, ఇన్నాళ్లూ తానే వారిని అదుపు చేస్తూ వచ్చానని తెలిపారు. "మా వాళ్లు చాలా కోపంగా ఉన్నారు. రఫ్ఫాడించడానికి సిద్ధంగా ఉన్నారు. నేను గట్టిగా పట్టుకుని కూర్చున్నాను కాబట్టే ఆగుతున్నారు. నేను లేనప్పుడు ఏం జరుగుతుందో చూసుకో" అని వ్యాఖ్యానించారు.

గత ప్రభుత్వ హయాంలో తాము, తమ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డామని, మహిళలు కూడా జైలుకు వెళ్లారని జేసీ గుర్తుచేశారు. ఆ కక్షతోనే తన అనుచరులు రగిలిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే, తన శత్రుత్వం కేవలం కేతిరెడ్డి పెద్దారెడ్డితోనే తప్ప, వైసీపీ కార్యకర్తలతో కాదని ఆయన స్పష్టం చేశారు. "మాకు శత్రువు పెద్దారెడ్డి మాత్రమే, వైసీపీ కార్యకర్తలు కాదు. ఇప్పటివరకు మేం ఏ కార్యకర్తను ఏమీ అనలేదు. అందరిపైనా చట్ట ప్రకారమే ముందుకెళుతున్నాం," అని జేసీ వివరించారు. పెద్దారెడ్డి ఇంటి నిర్మాణంలో కూడా చట్టపరమైన లోపాలు ఉన్నాయని, అయినా తాము చట్టబద్ధంగానే వెళుతున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా తన పోరాటం వ్యక్తిగతమని, తాను, తన పిల్లలు ఈ శత్రుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రభాకర్ రెడ్డి తేల్చిచెప్పారు. ప్రజలకు తాను ఏంటో తెలుసని, అందుకే తనను గెలిపించారని అన్నారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలతో తాడిపత్రిలో మరోసారి రాజకీయ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

## హైదరాబాద్ ఎల్లారెడ్డిగూడ పార్కులో ఆక్రమణలు తొలగించిన హైడ్రా..

- మొదటి పేజీ తరువాయి

ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టింది హైడ్రా. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలతో విచారణ చేపట్టిన అధికారులు ఆక్రమణలు తొలగించారు. 1961లో 5 ఎకరాల విస్తీర్ణంలో సాయి సారథి నగర్ పేరిట 35 ప్లాట్లతో లేఔట్ ఏర్పాటు చేశారని.. 1533 గజాల స్థలాన్ని పార్కుగా చూపించారని నిర్ధారించారు అధికారులు. నారాయణ ప్రసాద్ వారసులు పార్కు స్థలంలో షెడ్డు వేసి.. ఖాళీ చేయకుండా ఆక్రమణలో ఉన్న స్థలంలో లేఔట్ వేసినట్లు ఫిర్యాదు చేశారు స్థానికులు. వ్యవస్థలను మేనేజ్ చేసుకొని ఇంటి నంబర్ కూడా తెచ్చుకున్నట్లు పేర్కొన్నారు. ఈ లేఔట్లో 6 రోడ్లను అభివృద్ధి చేసి పార్కును మాత్రం ఖాళీ చేయించలేదని.. పలుమార్లు జీహెచ్ఎంసీకి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో క్షేత్ర స్థాయిలో వివిధ శాఖలతో కలసి పూర్తి స్థాయి విచారణ చేపట్టిన హైడ్రా అధికారులు.. కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు ఆక్రమణలను తొలగించారు.

అనంతరం పార్కు స్థలంగా గుర్తించి ప్రొటెక్టెడ్ బై హైడ్రా బోర్డు పెట్టారు అధికారులు. దశాబ్దాల పోరాటం హైడ్రాతో రోజుల్లో పరిష్కారం అయ్యిందంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు స్థానికులు.

# మమ్మల్ని పట్టుకోలేరు...

తెలంగాణ బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుకు బెదిరింపుల పర్వం కొనసాగుతోంది. ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనకు, మరోసారి ప్రాణహాని తలపెడతామంటూ మరోసారి హెచ్చరికలు వచ్చాయి. ఆదివారం రెండు వేర్వేరు ఫోన్ నంబర్ల నుంచి కాల్స్ చేసిన ఆగంతకులు, ఛత్తీస్ గఢ్ లో 'ఆపరేషన్ కగార్'ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తాము ఏపీ మావోయిస్టు కమిటీకి చెందిన వారిమని, తమ ఆదేశాల మేరకు ఐదు ప్రత్యేక బృందాలు ఇప్పటికే హైదరాబాద్‌లో రంగంలోకి దిగాయని వారు చెప్పినట్టు సమాచారం. "మా టీమ్‌లు నగరంలోనే ఉన్నాయి. మరికాసేపట్లోనే నిన్ను చంపేస్తాం. దమ్ముంటే నిన్ను నువ్వు కాపాడుకో" అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. పోలీసులు తమ ఫోన్లను ట్రేస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నా తమ ఆచూకీ దొరకదని, ఎందుకంటే తాము ఇంటర్నెట్ కాల్స్ ఉపయోగిస్తున్నామని ఆ వ్యక్తులు స్పష్టం చేశారు. ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారు తేల్చిచెప్పినట్లు తెలిసింది. రఘునందన్‌రావుకు ఇలాంటి బెదిరింపులు రావడం ఇది రెండోసారి. గత జూన్ 23న తొలిసారిగా ఆయనకు బెదిరింపు కాల్ వచ్చింది. ఆ సమయంలోనే ఆయన రాష్ట్ర డీజీపీతో పాటు మెదక్, సంగారెడ్డి ఎస్పీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచి, ఎస్కార్ట్ వాహనంతో పాటు అదనపు సిబ్బందిని కేటాయించింది. అయినప్పటికీ బెదిరింపులు ఆగకపోవడం ఆందోళన కలిగిస్తోంది. రెండు రోజుల క్రితమే కాలికి శస్త్రచికిత్స చేయించుకున్న రఘునందన్‌రావు, ప్రస్తుతం ఆసుపత్రిలోనే కోలుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజా బెదిరింపులు రావడంతో ఆయన ఆసుపత్రి నుంచే మరోమారు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

## హనీమూన్ పూర్తయింది... ఇక కష్టపడి పనిచేద్దాం

- మొదటి పేజీ తరువాయి

టెక్నాలజీతో పనితీరు గుర్తింపు

నెల రోజుల పాటు జరిగే 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో కుటుంబ సాధికార సారథి నుంచి పొలిట్‌బ్యూరో సభ్యుల వరకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్‌ను 'మై టీడీపీ' యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. బాగా పనిచేసిన కార్యకర్తలను సాంకేతిక పరిజ్ఞానం సాయంతో గుర్తించి, సత్కరించాలని తెలిపారు. "ఏడాది హనీమూన్ పూర్తయింది, ఇక అందరం కష్టపడి పనిచేయాలి" అని చెబుతూ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

### ప్రభుత్వ విజయాలు ప్రజల వద్దకు!

ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని లోకేశ్ అన్నారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 'తల్లికి వందనం' అమలు చేశామని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకటో తేదీనే పింఛన్లు అందిస్తున్నామని గుర్తుచేశారు. అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని, ఇచ్చిన ప్రతి హామీని పద్ధతి ప్రకారం నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని తెలిపారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు.

### పార్టీయే సుప్రీం.. కార్యకర్తలే బలం

2024 ఎన్నికల్లో ఊహించని విజయం వెనుక కార్యకర్తల కష్టం ఎంతో ఉందని లోకేశ్ కొనియాడారు. క్లస్టర్, యూనిట్, బూత్ (కబ్) వ్యవస్థ వల్లే పార్టీ క్షేత్రస్థాయిలో బలపడిందని అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వేధింపులు, అక్రమ కేసులు ఎదుర్కొని, జైళ్లకు వెళ్లిన కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ మరువద్దని ఎమ్మెల్యేలు, మంత్రులకు సూచించారు. పార్టీయే సుప్రీం అని, ప్రపంచం మొత్తం తిరిగినా మనందరం తిరిగి వచ్చేది దేవాలయం లాంటి పార్టీ కార్యాలయానికే అని ఆయన ఉద్ఘాటించారు.

### సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి

పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలని లోకేశ్ ఆదేశించారు. జూలై 5వ తేదీలోగా క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలతో పాటు అనుబంధ విభాగాల నియామకాలు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించారు. మహిళలను ప్రోత్సహించేందుకు 'కబ్' వ్యవస్థలో కో-కన్వీనర్ పదవిని సృష్టించామని, కమిటీలలో మహిళలు, యువతకు పెద్దపీట వేయాలని సూచించారు. నియోజకవర్గాల్లో సంస్థాగత నిర్మాణంపై ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుప్పంలో చంద్రబాబు వరుస విజయాలకు ఇదే కారణమని గుర్తుచేశారు.

### సీనియర్లు, యువత సమన్వయం

పార్టీకి నాలుగు దశాబ్దాలుగా సీనియర్లు అండగా నిలిచారని, వారి అనుభవాన్ని విస్మరించకూడదని లోకేశ్ అన్నారు. సీనియర్ల అనుభవాన్ని, యువత శక్తిని జోడించి పార్టీని ముందుకు నడపాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పార్టీ పదవుల పంపిణీలో అందరినీ కలుపుకొనిపోతూ దామాషా పద్ధతి పాటించాలని సూచించారు. నియోజకవర్గాల్లో బాగా పనిచేసిన వారిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు.

## నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది!

- మొదటి పేజీ తరువాయి

ఎలాంటి నామోషీ వద్దు. చేసిన పనులతో పాటు, చేయలేని పనులకు గల కారణాలను కూడా వివరించాలి. ప్రజలకు ఎంత దగ్గరగా ఉంటే, వారు అంతగా ఆదరిస్తారు. లేదంటే నిర్మొహమాటంగా టాటా చెప్పేస్తారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన పనితీరు ఉండాలి" అని సూచించారు.

### ప్రతి ఒక్క ఎమ్మెల్యేతో మాట్లాడతా... మంచి చెడులు వివిస్తా

ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును తాను నిరంతరం గమనిస్తున్నానని, వివిధ మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నానని చంద్రబాబు వెల్లడించారు. "ప్రతి ఎమ్మెల్యేతో త్వరలోనే నేను స్వయంగా సమావేశమవుతాను. ఇప్పటికే నలుగురితో మాట్లాడాను. వారు చెప్పేది ఓపిగ్గా వింటాను. వారిలో ఏమైనా లోపాలుంటే సరిదిద్దుకోవడానికి సమయం ఇస్తాను. మారితే సంతోషం, లేదంటే నిర్ణయం తీసుకోవడానికి వెనుకాడను. వారసులైనా సరే, కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు ఉంటుంది. పని చేయకుండా పదవులు ఆశిస్తే కుదరదు, వారికో నమస్కారం పెట్టేస్తా" అని చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు.

### ప్రజలకు జవాబుదారీగా ఉందాం... పొరపాట్లు ఉంటే సరి చేసుకుందాం

పాలనలో ఏమైనా లోటుపాట్లు, పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుని ముందుకు సాగుదామని చంద్రబాబు అన్నారు. "ప్రజలు మెచ్చాలి, కార్యకర్తలు ఆమోదించాలి. అదే మన లక్ష్యం. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోవద్దు. డబ్బులు పంచి ఎన్నికల్లో గెలవాలనుకోవడం బాధాకరం. గత ఎన్నికల్లో ప్రత్యర్థులు విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసినా 11 సీట్లకే పరిమితమయ్యారు. డబ్బు అన్నివేళలా పనిచేయదు. మనం ఆదర్శవంతమైన రాజకీయాలు చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.

### ప్రభుత్వ కొనసాగింపుతోనే అభివృద్ధి... కళ్ల ముందున్న వాస్తవమిది

సుస్థిర ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని చంద్రబాబు అన్నారు. "2004, 2019లో టీడీపీ ఓడిపోవడం వల్ల రాష్ట్రం తిరోగమనం పట్టింది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ పారిశ్రామికవేత్తలు నమ్మకంతో ముందుకొస్తున్నారు. ఏడాదిలోనే రూ.9.34 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు వస్తాయి" అని తెలిపారు. పోలవరం, అమరావతి పనులు వేగవంతం చేశామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని వివరించారు.

### కార్యకర్తలను మరువొద్దు

సంక్షేమంలోనూ, అభివృద్ధిలోనూ తమ ప్రభుత్వం ముందుందని చంద్రబాబు పేర్కొన్నారు. "64 లక్షల మందికి పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, డీఎస్సీ నోటిఫికేషన్, అన్నా క్యాంటీన్లు వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. విధానాలు ఎంత బాగున్నా, వాటి అమలులో లోపాలుంటే ప్రయోజనం ఉండదు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో బాధ్యతగా పనిచేయాలి. 2029లో గెలుపే నా ప్రణాళిక. అందుకోసం కష్టపడి పనిచేయడం కాదు, స్మార్ట్‌గా పనిచేయాలి" అని చంద్రబాబు నేతలకు స్పష్టం చేశారు. రాజకీయ ముసుగు వేసుకున్న ఆర్థిక ఉగ్రవాదులు, రౌడీలతో రాష్ట్రానికి ప్రమాదమని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం వెనుక కుట్రకోణం?

- మొదటి పేజీ తరువాయి

అవకాశాలున్నట్టు వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై కేంద్రం స్పందించింది. ఈ ఉదంతంలో కుట్ర కోణంపై కూడా దృష్టి సారించినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహొల్ వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తును ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) చేపట్టిందని, అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతోందని ఆయన స్పష్టం చేశారు. పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. విమానం నుంచి స్వాధీనం చేసుకున్న బ్లాక్‌బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపుతున్నారంటూ వస్తున్న ఊహాగానాలను మంత్రి మురళీధర్ పూర్తిగా ఖండించారు. "బ్లాక్‌బాక్స్ మన దేశంలోనే, దర్యాప్తు సంస్థల వద్దే సురక్షితంగా ఉంది. దానిని ఎక్కడికీ పంపే ప్రసక్తే లేదు" అని ఆయన తేల్చిచెప్పారు. ఇది చాలా విషాదకరమైన ఘటన అని, ఏఏఐబీ దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభించిందని తెలిపారు. సీసీటీవీ ఫుటేజీని విశ్లేషించడంతో పాటు పలు ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు. రెండు ఇంజిన్లు ఒకేసారి విఫలం కావడం అనేది అత్యంత అరుదైన విషయమని మంత్రి పేర్కొన్నారు. "ఇది చాలా ప్రత్యేకమైన కేసు. అసలు రెండు ఇంజిన్లు విఫలమయ్యాయా లేక ఇంధన సరఫరాలో ఏమైనా సమస్య తలెత్తిందా అనేది దర్యాప్తు నివేదిక వస్తేనే స్పష్టత వస్తుంది" అని ఆయన అన్నారు. బ్లాక్‌బాక్స్‌లోని కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో పైలట్ల సంభాషణలు నిక్షిప్తమై ఉంటాయని, దర్యాప్తులో అది కీలకం కానుందని తెలిపారు. మరో మూడు నెలల్లో నివేదిక వచ్చే అవకాశం ఉందని, కాబట్టి ఇప్పుడే దీనిపై ఏమీ మాట్లాడటం తొందరపాటు అవుతుందని మురళీధర్ అభిప్రాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి హామీ ఇచ్చారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఆదేశాల మేరకు దేశంలో వినియోగంలో ఉన్న మొత్తం 33 డ్రీమ్‌లైనర్ విమానాలను క్షుణ్ణంగా తనిఖీ చేశామని ఆయన చెప్పారు. ప్రయాణికులు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, సౌకర్యవంతంగా ప్రయాణిస్తున్నారని భరోసా ఇచ్చారు. అదే సమయంలో డీజీసీఏలో ఖాళీగా ఉన్న 419 సాంకేతిక సిబ్బంది పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మురళీధర్ వెల్లడించారు. ప్రైవేటు విమానయాన సంస్థలు తమంతట తాముగా నియామకాలు చేపట్టరాదని, డీజీసీఏ అనుమతి తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. ఎక్కువ గంటలు పనిచేయాలంటూ పైలట్లపై ఒత్తిడి తెచ్చే సంస్థల గురించి నేరుగా డీజీసీఏకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు.

## చంద్రబాబుపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శనాస్త్రాలు

- మొదటి పేజీ తరువాయి

ఇతరుల విషయంలో మరోలా వ్యవహరిస్తూ తమ రెండు నాల్కల ధోరణిని బయటపెట్టుకుం టున్నారని ఆయన ధ్వజమెత్తారు. మహా న్యూస్ కార్యాలయంపై దాడి జరిగిందని ఆరోపణలు రాగానే ఖండనలు గుప్పిస్తున్న నేతలు, గతంలో జరిగిన ఘటనలను ఎందుకు విస్మరించారని ఆయన నిలదీశారు. "బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చంద్రబాబులా దొడ్డిదారిలో రాజకీయాల్లోకి రాలేదు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పోరాడి, ఇప్పటికీ ఉద్యమ సంబంధిత కేసులు ఎదుర్కొంటున్న నాయకుడు ఆయన" అని అన్నారు. అలాంటి కేటీఆర్ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా మహా న్యూస్ అభ్యంతరకర థంబ్‌నెయిల్స్ పెట్టినప్పుడు చంద్రబాబు ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆరోపించారు. గతంలో జరిగిన కొన్ని సంఘటనలను ప్రస్తావిస్తూ, నేతల తీరును ప్రవీణ్ కుమార్ తప్పుబట్టారు. "గతంలో టీడీపీ కార్యకర్తలు డెక్కన్ క్రానికల్ మీడియా సంస్థపై దాడి చేసినప్పుడు చంద్రబాబు ఎందుకు స్పందించలేదు? ఇప్పుడు మహా న్యూస్‌పై దాడి జరిగిందని తెలియగానే పవన్ కల్యాణ్, చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీపీఐ నేతలు ఖండిస్తున్నామని అరవడం విడ్డూరంగా ఉంది. చంద్రబాబుకో న్యాయం, కేటీఆర్‌కో న్యాయమా?" అని ఆయన తీవ్రంగా ప్రశ్నించారు. అసెంబ్లీలో తన భార్యను వైసీపీ నేత కొడాలి నాని దుర్భాషలాడారని ఆరోపిస్తూ చంద్రబాబు కన్నీళ్లు పెట్టుకున్నారని, ప్రెస్ మీట్ పెట్టి ఏడ్చిన విషయాన్ని ప్రవీణ్ కుమార్ ప్రస్తావించారు. "తన కుటుంబం విషయంలో అంతలా స్పందించిన చంద్రబాబు, కేటీఆర్ వ్యక్తిత్వ హననం జరుగుతున్నప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని నిలదీశారు.

## మాకు మంత్రి పదవులు ముఖ్యం కాదు.. ప్రజా సేవ ముఖ్యం

- మొదటి పేజీ తరువాయి

పదవులకు ఆశపడకుండా తెలంగాణ ఉద్యమం చేశా. యూనియన్ మినిస్టర్ హోదా ఇస్తానన్నా ఉద్యమం ఆపలేదు. పెద్దపల్లిలో 2 వేల బోర్ వెల్స్ వేయించాం. మాకు మంత్రి పదవులు ముఖ్యం కాదు..ప్రజా సేవ ముఖ్యం. పెద్దపల్లి ప్రజలు మా ఫ్యామిలీని ఏండ్లుగా ఆదరిస్తున్నారు. ఉత్తర తెలంగాణ అన్ని సీట్లు బీజేపీ గెలిస్తే పెద్దపల్లిలో వంశీ గెలిచారు. కాకా ఫ్యామిలీకే 3 టికెట్లు ఇచ్చారని విమర్శలు చేయడం సరికాదు. మాకు ప్రజల ఆదరణ ఉంది కాబట్టే మేం మూడు సీట్లు గెలిచాం అని మంత్రి వివేక్ అన్నారు.



## నేడు యధావిధిగా పీజీఆర్ఎస్

### - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 29:
ప్రజా సమస్యలు పరిష్కారం కోసం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ జూన్ 30వ తేదీ సోమవారం యధావిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం "డబల్ వన్ డబల్ జీరో" మీకోసం కాల్ సెంటర్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చెయ్యొచ్చు, నమోదైన మీ అర్జీ యొక్క స్థితిగతులు తెలుసుకో వచ్చునని ఆమె తెలిపారు. జూన్ 30వ తేదీ ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేసుకునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరిగిందన్నారు. నేరుగా అర్జీలు ఇవ్వలేని వారు మీ కోసం వెబ్ సైట్ లో ఆన్‌లైన్ ద్వారా మీ ఫిర్యాదు నమోదు చేయవచ్చు అని ఆమె తెలియ చేశారు. వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ద్వారా ప్రజలకి పౌర సేవలు పొందవచ్చు అని పేర్కొన్నారు. అందుకోసం ప్రజలు వారి సెల్ ఫోన్లలో ఈ నంబర్ సేవ్ చేసుకోవాలని కోరారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ | డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | తూ॥ గోదావరి | ప॥ గోదావరి | ఏలూరు

# లోటు బడ్జెట్‌లో ఏలేశ్వరం నగర పంచాయతీ

లోటు బడ్జెట్లో ఏలేశ్వరం నగర పంచాయతీ

సుమారు 2 కోట్ల రూపాయలు చేజారిన 15వ ఆర్థిక సంఘం నిధులు

పడకేసిన పారిశుద్ధ్యం, కంపు కొడుతున్న వీధులు

ఆరేళ్ల పాలనపై విసుగు చెందిన ప్రజలు





ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 29

ఏలేశ్వరం నగర పంచాయతీ 2024- 2025 ఆర్థిక సంవత్సరానికి డిమాండ్ నోటీసుల ప్రకారం వసూలు కావలసిన 1 కోటి 80 లక్షల రూపాయలు వసూలు కాలేదు. దీంతో నగర పంచాయతీకి రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధులు 2 కోట్ల రూపాయలు మంజూరు కాలేదని నగర పంచాయతీ కమిషనర్ ఎం. సత్యనారాయణ తెలిపారు. 24 -25 మార్చి నుంచి మార్చి కి ఆర్థిక సంవత్సరంలో నూటికి నూరు శాతం 1కోటీ 80 లక్షలు వసూలు చేయవలసి ఉండగా, 1కోటి 44 లక్షలు రూపాయలు మాత్రమే వసూలు అయింది. 36 లక్షల లోటు ఏర్పడింది. 2016 స్వచ్ఛభారత్ ఎస్. డబ్ల్యు. యమ్.( సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్) నిబంధనలను అనుసరించి, ఎన్. జి. టి. (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) ఆదేశాల ప్రకారం, ఆర్థిక సంవత్సరంలో 100 శాతం పన్నులు వసూలు చేసిన నగర పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు 2 కోట్ల రూపాయలు నగరాభివృద్ధికి విడుదల చేస్తారు. ఈ నిధులతో నగర పంచాయతీలో మరుగు కాలవల అభివృద్ధి, సీసీ రోడ్ల నిర్మాణం, చెత్త నుండి సంపద తయారీ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టవచ్చును. ఆశించిన 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు 2 కోట్లు మంజూరు కాలేదు. ప్రస్తుతం ఏలేశ్వరం నగర పంచాయతీ కి 2 కోట్ల 30 లక్షల లోటు బడ్జెట్ లో నడుస్తుంది. ప్రతి నెలా జరిగే నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో లోటు బడ్జెట్ ఆమోదం పొందినప్పటికీ పరిపాలన వ్యవహారాలు చక్కదిద్దడంలో అధికారులు అనేక ఇబ్బందులు పడవలసి వస్తుంది.

**పని భారంలో పారిశుద్ధ్య కార్మికులు...**

20 వార్డులు ఉన్న ఏలేశ్వరం నగర పంచాయతీ కి 66 మంది పారిశుద్ధ్య కార్మికుల అవసరం ఉంది. ప్రస్తుతానికి 26 మంది స్వీపర్లు మాత్రమే ఉన్నారు. మొత్తానికి మెన్ పవర్ 30 మంది మాత్రమే ఉండటం గమనార్హం. వీరిలో పర్మినెంట్ 4గురు, కాంట్రాక్ట్ పద్ధతిన 26 మంది ఉన్నారు. దీంతో 20 వార్డుల్లో చెత్త, మురికి కాలవలు శుభ్రం చేయడానికి పని భారం 26మంది స్వీపర్లపై పడుతుంది. దీంతో పారిశుద్ధ్య కార్మికులు పని భారం పెరగడంతో గగ్గోలు పెడుతున్నారు. వారంలో ఏ ఒక్క రోజు సెలవులు ఇవ్వకపోగా, ఉదయం నుంచి సాయంకాలం వరకు సుమారు 12 గంటలకు పైగానే పని చేయవలసి వస్తుందని, ఇంతకంటే వెట్టి చాకిరి మరెక్కడ లేదని, ఏలేశ్వరం నగర పంచాయతీలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదని పారిశుద్ధ్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.





**ఆర్థిక భారంతో, కనీస వసతులు కల్పించుకోలేని దుస్థితిలో...**

ఆర్థిక భారంతో ఏలేశ్వరం నగర పంచాయతీ కనీస వసతులు కల్పించుకోలేని దుర్భర పరిస్థితుల్లో పాలన సాగిస్తుంది. ఏలేశ్వరం మేజర్ పంచాయతీగా ఉన్నప్పటి సిబ్బంది మాత్రమే ఉన్నారు. నగర పంచాయతీ గా ఏర్పడిన తర్వాత మొత్తం 20 వార్డులు తో పట్టణంగా రూపుదిద్దుకుంది. మౌలిక వసతులు పెరగలేదు. ఏలేశ్వరం నగర పంచాయతీ లో పారిశుధ్య సమస్య తీరాలి అంటే 66 మంది స్వీపర్లు కావాలి. ప్రస్తుతం 30 మంది మాత్రమే పనిచేస్తున్నారు. వారిలో ఆరుగురు పర్మినెంట్ స్వీపర్లు, మరో 24 మంది కాంట్రాక్ట్ పైన పనిచేస్తున్నారు.
ఒక మినీ కాంపాక్ట్ హైడ్రాలిక్ టిప్పర్, 2 ట్రాక్టర్లు, 12 సైకిళ్ళు ఉన్నప్పటికీ అవి పూర్తిగా పనిచేసే స్థితిలో లేవు. ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా 2017లో మినీ హైడ్రాలిక్ కాంపాక్ట్ టిప్పర్ ఇచ్చింది. దానికి హైడ్రాలిక్ సెట్టింగ్ పిన్ పోయిందనే చిన్న కారణంతో మూలకు చేర్చారు. పట్టణంలో చెత్త నిర్మూలనకు ముఖ్యమైన టిప్పర్ను మూలన పడేయడానికి గతంలో టిప్పర్ నిర్వహణ పేరిట లక్షలాది రూపాయలు ఖర్చు చేశారనే ఆరోపణలు, అనేక ఇతర కారణాలు ఉన్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ట్రాక్టర్ల విషయానికి వస్తే ఒకటి చెత్తను ఊడ్చే రోలర్ ట్రాక్టర్ కాగా, రెండవది ట్రాక్టర్ తొట్టి అడుగు భాగాన తుప్పు పట్టిన రేకు ఊడిపోయి దాంట్లో వేసిన చెత్త సగం రోడ్డుపైనే కారిపోతన్న అధ్వాన స్థితిలో నడపబడుతుంది. ఇక సైకిళ్ల పరిస్థితికి వస్తే ఏవి తొక్కే పరిస్థితుల్లో లేవు. పారిశుద్ధ్య కార్మికులు వీధులను శుభ్రం చేసి తొట్టి రిక్షా సైకిలలో వేస్తే చక్రాల రిమ్ముల సహాయంతో నడిపించాల్సిందే. ఏ రిక్షాకు టైర్లు లేవు, శిథిలమైన తొట్టి అడుగుభాగాలతో సగం చెత్తను మాత్రమే పారిశుద్ధ్య కార్మికులు గమ్యానికి చేరవేయ గలుగుతున్నారు. ఇదిలా ఉండగా పట్టణంలో ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడానికి ఏ వసతులు అవసరమవుతాయని మీడియా అడిగిన దానికి సమాధానంగా సుమారు కండిషన్ ఉన్న 16 తొట్టి రిక్షాలు లేదా 9 ఆటో తొట్టి రిక్షాలు, 66 మంది పారిశుద్ధ్య కార్మికులు అవసరం అవుతారని పట్టణ సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార్ రాజా తెలిపారు.
ఇక పట్టణంలో మురుగు కాలువల నిండా దోమలు, మానవ ఆరోగ్యానికి కీడు చేసే క్రిము కీటకాదులు భారీగా పెరిగిపోతున్నాయని వాటి నివారించడానికి 2022లో ఫాగింగ్ మిషన్ కొన్నారు. ఆర్భాటంగా ప్రారంభించిన కొన్నాళ్లకే దానిని అటకెక్కించారు. కారణం డీజిల్, పెట్రోల్ ఎక్కువగా ఖర్చు అవుతుందట దాంతో పక్కన పడేయడంతో ప్రస్తుతం ఫాగింగ్ మిషన్ బుష్ లు, కాయిల్స్ పట్టేసాయి. రిపేరింగ్ కు డబ్బులు లేక మూలన పడేసారు. 20 వార్డులు ఉన్న పట్టణంగా అభివృద్ధి చెందిన తర్వాత వివిధ రకాల పన్నులు మోత మోగుతుందే తప్పా, పట్టణాభివృద్ధి ఏకోసాన కనబడటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టణంలో ఏ వార్డు చూసిన మురుగు కాలువల కంపుతో, ఈగలు దోమలు క్రిముకీటకాదుల పెరుగుదలతో ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే రీతిలో వీధులు కంపు కొడుతున్నాయి. ప్రస్తుత పాలకుల ప్రజలు విసుగ చెందామని తమ అభిప్రాయాల్ని వెల్లబుచ్చుతున్నారు. ఇకనైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు ఏలేశ్వరం పట్టణ సమస్యలపై దృష్టి సారించి, ఏలేశ్వరం నగర పంచాయతీ స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛభారత్ వైపు అడుగులు వేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రజారోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవు

### జగ్గంపేట ఎస్సై రఘునాధరావు

జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 29:
మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్ఐ టి.రఘునాధరావు హెచ్చరించారు. ఆదివారం జగ్గంపేటలో ఎస్సై రఘునాధరావు తన సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. వాహనదారులకు పలు విషయాలపై కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడితే కోర్టు ద్వారా ఒక్కొక్కరికి పదివేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఫైన్ కట్టలేని పక్షంలో జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ఇద్దరు వ్యక్తులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ద్విచక్ర వాహనానికి నెంబర్ బోర్డు, రికార్డు, డ్రైవర్ కు లైసెన్స్ ఉండాలన్నారు. బైక్ త్రిబుల్ రైడింగ్ చేసిన, మైనర్లకు బైకులు ఇచ్చిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రఘునాధరావు హెచ్చరించారు.



## జూన్ 30న కాకినాడలో పీజీఆర్ఎస్ వేదిక యథావిధిగా

### ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ ఆహ్వానం

కాకినాడ, కాకినాడ,జూన్ 29:
జిల్లా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) వేదిక కార్యక్రమం ఈ నెల 30వ తేదీ (సోమవారం) ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో యథావిధిగా నిర్వహించనున్నట్టు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను అధికారులు ప్రత్యక్షంగా విని పరిష్కరించేలా చర్యలు తీసుకోవడమే పీజీఆర్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, అలాగే మండల స్థాయిలో జరిగే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు ఉదయం 9.30 గంటలకు హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రత్యక్షంగా కార్యక్రమానికి రాలేని అర్జీదారులు తమ ఫిర్యాదులను meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. అలాగే, అర్జీల స్థితి గురించి తెలుసుకోవాలంటే 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) నంబర్‌కు కాల్ చేసి సమాచారం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 29:
మండలంలోని కాండ్రేగుల గ్రామ శివారు పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఆదివారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఐదు గురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5100 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఎవరైనా జూద క్రీడలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ రఘునాధరావు హెచ్చరించారు.



## రావులపర్రు-కాగుపాడు

# కల్వర్టు నిర్మాణం పూర్తి

### విద్యార్థులకు తగ్గిన ప్రయాణ దూరం

### సంతృప్తి వ్యక్తం చేసిన విద్యార్థులు స్థానికులు



రావులపర్రు, పెన్ పవర్ జూన్ 29 :
రావులపర్రు-కాగుపాడు మార్గంలో రహదారి అభివృద్ధిలో కీలకంగా భావించిన కల్వర్టు నిర్మాణం ఎట్టకేలకు పూర్తైంది. కోనాల రోడ్డులోని ఆర్అండ్‌బి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిర్మాణం ద్వారా మూడు గ్రామాల ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు గణనీయమైన ప్రయోజనం కలగనుంది.ఇప్పటివరకు కల్వర్టు లేకపోవడంతో రావులపర్రు నుంచి కాగుపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చేరాల్సిన విద్యార్థులు రోజూ సుమారు 11.5 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. కొత్త కల్వర్టు పూర్తికావడంతో ఇప్పుడు అదే దూరం 7 కిలోమీటర్లకు తగ్గింది. ఇది విద్యార్థులకు మాత్రమే కాక, గ్రామస్తులకు కూడా సమయాన్ని, ఇంధనాన్ని ఆదా చేసే మార్గంగా మారింది.ప్రస్తుతం కల్వర్టుపై మట్టితో చదును చేసి, ద్విచక్రవాహనాల రాకపోకలకు అనుకూలంగా మారుస్తున్నారు. త్వరలో పకడ్బందీగా మార్గాన్ని అభివృద్ధి చేస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఇక బొమ్మిడి, కాగుపాడు, రావులపర్రు గ్రామాల పరిసర పొలాల్లో నిలిచే వరదనీరు, మురుగు నీరు తాజాగా నిర్మించిన ఈ కల్వర్టు ద్వారా తోకలపల్లి ప్రధాన మురుగుకాలువలోకి చేరేలా ఏర్పాట్లు చేయడం వల్ల రైతులకు ఉపశమనం లభించనుంది.స్థానికులు ఈ అభివృద్ధి పనులను పూర్తిచేసిన ఆర్అండ్‌బి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కాలం చెల్లిన వాగుదాట్లు, ప్రమాదకర పరిస్థితులకు ముగింపు పలికేలా ఈ కల్వర్టు మారిందని పేర్కొన్నారు.

# లక్ష్మీపురం గ్రామంలో పోలీసుల అవగాహన కార్యక్రమం...

సైబర్ మోసాలు, మూఢనమ్మకాలు నివారణపై పోలీసుల జాగృతి..

సురక్షితంగా ఉండేందుకు చైతన్యంతో ముందుకు రండి: ఎస్సై షరీఫ్..

మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు-ప్రజలకు ఎస్సై షరీఫ్ హెచ్చరిక..





**దేవీపట్నం,పెన్ పవర్,జూన్29:**
మండలంలోని వి.రామన్నపాలెం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో దేవీపట్నం ఎస్సై షరీఫ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు పలు కీలక అంశాలపై సూచనలు అందించారు.సమావేశంలో రహదారి భద్రత చర్యలపై వివరంగా చర్చించారు.హెల్మెట్ల వినియోగం,ఓవర్ స్పీడ్‌కి గతి నివారణ,మద్యం సేవించి వాహనాల నడపడం వల్ల వచ్చే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే,తాజాగా పెరుగుతున్న సైబర్ నేరాలు,ఫోన్ కాల్,మెసేజ్ ద్వారా మోసాలు,బ్యాంక్ ఖాతా సమాచారం దొంగిలింపు, ఫేక్ లింకులపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు.గ్రామాలలో కొన్నిచోట్ల జరుగుతున్న మూఢనమ్మకాలు,బ్లాక్ మ్యాజిక్ వంటి ప్రక్రియల వల్ల సామాజిక సమస్యలు తలెత్తుతున్నాయని,ఇలాంటి చర్యలకు భయపడకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువత,మహిళలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజల్లో చైతన్యం రావడానికి ఇలాంటి సమావేశాలు మరింత ఉపయోగపడతాయని ఎస్సై తెలిపారు.

# రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో సిరిగీందలపాడులో వైద్య శిబిరం





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ జూన్ 29:**
రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల ఆధ్వర్యంలో ఆదివారం రంపచోడవరం మండలం సిరిగీందలపాడులో వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానందజీ మహారాజ్ తెలిపారు.ఈ శిబిరంలో డాక్టర్ తలారి వెంకట సుబ్బారావు, డాక్టర్ పోతుల రామారావు, డాక్టర్ దాసరి ఉమమహేష్, డాక్టర్ రాయుడు శ్రీనివాస్‌లు పాల్గొని సుమారు 150 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి 54 మందికి రక్తపరీక్షలు, ఐదుగురికి థైరాయిడ్ పరీక్షలు, నలుగురికి ఈసీజీలు నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.వైద్య శిబిరంలో గుండె వ్యాధుల నిపుణులు డాక్టర్ పోతుల రామారావు రక్తపోటు, మధుమేహం, గుండె జబ్బులపై రోగులకు అవగాహన కల్పించారు. రోగులు మరియు సహాయకుల కోసం అన్నదానం కూడా ఏర్పాటు చేసినట్లు స్వామీజీ పేర్కొన్నారు. రామకృష్ణ మిషన్ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ మిషన్ క్యాంప్ కో-ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.






# కళాకారుల అభ్యున్నతితో సమాజ వికాసం సాధ్యమే

157వ నెలసభలో పలువురు ప్రముఖుల సందేశం

తాడేపల్లిగూడెంలో ఘనంగా రంగస్థల కళాకారుల సంఘం కార్యక్రమం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ జూన్ 29 :**
"కళాకారులు బాగుంటేనే సమాజం సుస్థిరంగా, సుభిక్షంగా ఉంటుంది" అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 157వ నెలవారీ సభ స్థానిక నందిబొమ్మ కూడలి వద్ద శ్రీ విఘ్నేశ్వర రామాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీకృష్ణ సభను నడిపించారు.ఈ సందర్భంగా శ్రీశ్రీ కళా వేదిక అంతర్జాతీయ కన్వీనర్ కొల్లిరామావతి మాట్లాడుతూ, "ఈ సంఘం నాలుగు దశాబ్దాలుగా కళాకారుల అభ్యున్నతికి పాటు పడుతూ, సమాజంలో సానుకూల మార్పులకు దోహదపడుతోంది" అన్నారు.
జ్యోతి ప్రజ్వలన చేసిన సాయి వెన్నెల హాస్పిటల్స్ అధినేత డా. బి. చిన్ని కుమార్, డా. బి. లీలా రాణి మాట్లాడుతూ పేద కళాకారులకు వైద్య సహాయం అందించేందుకు తమ ఆసుపత్రి తరఫున పూర్తి మద్దతు ఇవ్వనున్నట్టు తెలిపారు.వాయిద్య విద్వాంసులు ఏడిద వీరబాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జాన్ బాషా, ఎస్పీబీ పాటల బహార్ అధ్యక్షులు ఎన్.వి.ఎస్ లక్ష్మి తదితరులు మాట్లాడుతూ, "157 నెలలుగా నిరంతరంగా సంఘం ద్వారా అందించబడుతున్న సేవలు అభినందనీయం" అన్నారు.సిపిఐ నాయకుడు మండల నాగేశ్వరరావు, పాత్రికేయ సంఘ నేత పాలడుగు సతీష్ లు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగ సేవా పురస్కారం పొందిన రామచంద్రపురం పిహెచ్‌సీ పర్యవేక్షకుడు, నటుడు, కవి పెమ్మరాజు సురేశ్ మాట్లాడుతూ, "ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కళాకారుడు ఎస్. రాజేశ్ డయాలసిస్ చికిత్స బాధ్యతను తాను స్వయంగా చేపడతాను" అని హామీ ఇచ్చారు.ఇక గూడెం హెూటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేగి శ్రీనివాసరావుకు 'గౌరవ సత్కారం', నీటిపారుదల శాఖ విశ్రాంత కార్యనిర్వాహక ఇంజనీరు, గాయకుడు తాడూరి వెంకట శేషగిరి రావుకు 'కళా సత్కారం' చేశారు.సంఘ ఉపాధ్యక్షుడు జె.కె. కృష్ణ, కోశాధికారి మాసా బాబూరావు, కార్యదర్శి శరత్ బాబు, శిల్పి కీర్తిశేషులు డి. శ్రీనాథ రత్న కుమార్తె దేవికా రాణి వడయారు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. వడయార్ వర్ధంతి సందర్భంగా పేద కళాకారులకు దుప్పట్లు పంపిణీ చేశారు.సభ ప్రారంభానికి ముందు గాయకుడు శేషగిరిరావు ఆధ్వర్యంలో సంగీత విభావరి కార్యక్రమం, అనంతరం కళాకారుల అనుకరణ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ప్రార్థన గీతాన్ని పొన్నాడ ప్రకాష్ ఆలపించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక అంశాలు వేదికపై ఆవిష్కృతమయ్యాయి.

# కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు

పాత్రికేయులకు ప్రత్యేక వైద్య సేవలు

**కాకినాడ, పెన్ పవర్,జూన్ 29:**
కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడ్డాయి. స్థానిక భానుగుడి జన్మభూమి పార్కు సమీపంలోని డా. ఓబుల్ రెడ్డి హెల్త్‌కేర్ %ഥ% మల్టిస్పెషాలిటీ సెంటర్లో ఈ శిబిరం జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి మోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సజావుగా సాగింది.డా. గజ్జల ఓబుల్ రెడ్డి (హృద్రోగ నిపుణుడు) మరియు జనరల్ సర్జన్ డా. మల్లాడి భార్గవి నాయకత్వం లో 50 మంది






పాత్రికేయులు,వారి కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలు చేయించు కున్నారు. రక్తపరీక్షలు, షుగర్, బీపీ, 2డి ఎకో గుండె పరీక్షలు, గుండె స్కానింగ్, ఈసీజీ వంటి అనేక పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మహిళలకు ప్రత్యేక పరీక్షలు కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా డా. ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ,వృత్తి ధర్మం నిమిత్తం పాత్రికేయులు అనేక ఒత్తిళ్లకు లోనవుతూ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటు న్నారని, తక్కువ వ్యయంతో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ సభ్యులు కోరిన వెంటనే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆకెళ్ళ శ్రీనివాస్, వెంకట రమణ, చిస్టీ, గుండు శ్రీను, సూర్య నారాయణ, సీనియర్ పాత్రికేయులు అంజిబాబు, కృష్ణంరాజు, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్లకు సత్కారం చేసి, మెమెంటోలు బహూకరించారు.

# ఉప్పాకపాడు ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

అల్లు శ్రీను సేవలు గ్రామ విద్యావ్యవస్థకు ఆదర్శం

తిరిగి వచ్చేందుకు గ్రామస్తుల ఆకాంక్ష





**ఉంగుటూరు, పెన్ పవర్ జూన్ 29 :**
ఉంగుటూరు మండలంలోని ఉప్పాకపాడు మోడల్ ప్రాథమిక పాఠశాలలో అనేక సంవత్సరాలుగా సేవలందించిన ఉపాధ్యాయుడు అల్లు శ్రీను ఇటీవల బదిలీపై బాదంపూడి మోడల్ స్కూల్‌కు తరలివెళ్లారు. ఆయన త్యాగభరిత సేవలకు కృతజ్ఞతగా శనివారం గ్రామస్థులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఉప్పాకపాడు పాఠశాల ఆవరణలో ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్కా సుధాకర్ అధ్యక్షత వహించగా, ఎస్.ఎమ్.సి ఛైర్మన్ కన్నాటి వెంకటేష్, ఉపాధ్యాయులు పి.శ్రీదేవి, వడితే పాపారావు, పైలా ఏడుకొండలు, సిబ్బంది బేబి, ప్రభావతి, ఉన్నీషా తదితరులు పాల్గొన్నారు.గ్రామ సర్పంచ్ నేదూరి మోహన్ రావు మాట్లాడుతూ, "అల్లు శ్రీను విద్యార్థులకు జ్ఞానంతో పాటు విలువలు నేర్పుతూ, ఉప్పాకపాడును రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందేలా చేశారు" అని ప్రశంసించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ మస్తాన్ వలీ, కూటమి నేతలు కాకిలేటి వెంకటేశ్వరరావు, మంచాల పెద్ద సత్యనారాయణ, దాసరి శ్రీనివాసరావు, ఎస్.ఎమ్.సి వైస్ ఛైర్మన్ నాగమణి కలిసి సన్మానించారు.కాకిలేటి సత్యనారాయణ మాట్లాడుతూ, "అల్లు శ్రీను విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు తీసుకెళ్లి వారి ప్రతిభను వెలికి తీశారు. ఆయన నిరంతర కృషి పట్ల సమాజం ?ణపడి ఉంటుంది" అని అభిప్రాయపడ్డారు.విద్యార్థి సమీరా, తల్లిదండ్రులు రేవతి, శ్రావణి, నాగమణి మాట్లాడుతూ, "అల్లు శ్రీను మా పిల్లలను తల్లిదండ్రుల కంటే ఎక్కువ శ్రద్ధతో చూసి, వారి జీవితాలను మలచారు. తిరిగి ఇక్కడే ఆయన సేవలందించాలని కోరుకుంటున్నాం" అని భావోద్వేగంగా స్పందించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయుడి సేవలకు తమ మన్నన తెలియజేశారు. పాఠశాల ప్రాంగణం ప్రశంసలతో మార్మోగింది.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జూన్ 29**
జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, పోలవరం నియోజకవర్గం ఇంచార్జి విస్సంపల్లి సిద్దు మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం పి అంకంపాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా, దిమ్మల నిర్మాణం నికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా, దిమ్మలు నిర్మాణం ఏర్పాటుచేసి వేడుకలు నిర్వహించాలని సూచించారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ప్రారంభమై 30 సంవత్సరాల పూర్తయి, 31 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సమయంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు, నూతన కమిటీలు, నిర్మాణం పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ కన్వీనర్ చాపల రాజేంద్ర బాబు మాదిగ, మాదిగ లాయర్స్ ఫారం మండల్ నాయకులు ఖమ్మం పాటి జ్ఞాన సుందరం మాదిగ, ఆర్యవైశ్య సంఘ నాయకులు ప్రకాష్ ,నాయకులు లాగు అంకాలయ్య మాదిగ, కాపు నాయకులు యశ్వంత్, నియోజకవర్గ నాయకులు బొబ్బర అలియాస్ మాదిగ, చిడిపి గంగాధర్ మాదిగ, అంకంపాలెం మాదిగ యువకులు, పెద్దలు పాల్గొన్నారు. బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తూ పాల్గొన్నారు.

# నేడు సంసద్ హత్య దివస్ ఎమర్జెన్సీ బ్లాక్ డే

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 29:**
దేశంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించి ప్రజాస్వామ్యాన్ని కాలరాసి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంసద్ హత్య దివస్ రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన రోజుగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు బిజెపి గూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. స్థానిక భీమవరం రోడ్డులోని జిఎంఆర్ కళాశాలలో సోమవారం ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.
నాడు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించి అరాచకాలకు పాల్పడిన సంఘటనలకు సంబం ధించిన చిత్రాలను ప్రదర్శిం చడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి తుమరాడ చిన్న వక్తలుగా పాల్గొని ఎమర్జెన్సీలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలను వివరిస్తారన్నారు.

# బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సమావేశం

**అమలాపురం పెన్ పవర్ జూన్ 29:**
డా”బి.ఆర్.అంబెడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం త్రి రత్న బుద్ధ విహార్ నందు ద బుద్దిస్ట్ సొసైటీ అఫ్ ఇండియా,జిల్లా సమావేశం రాంబోది కాశి అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం జులై 25న,జరగబోవు బుద్దినితో నా ప్రయాణం డా”అంబేద్కర్



అనే నాటకం ఇండోర్ స్టేడియం అమలాపురంలో ప్రదర్శన జరుగుతుందని,ఈ నాటకాన్ని అంబేద్కరియులు,బౌద్ధ ఉపాసకులు,ధమ్మ బోధకులు,బహుజనులు ప్రతీ ఒక్కరూ నాటకాన్ని తిలకించాలని, బి.ఎస్.ఐ, సభ్యత్వ నమోదు ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.బి.లోక్, జిల్లా ఉపాధ్యక్షులు కోలా త్రిమూర్తులు,జిల్లా ప్రధాన కార్యదర్శి ములపర్తి సత్యనారాయణ,కే.భరత్ కుమార్ సింహ బోధి,డా”పి. నాగేశ్వరరావు,ఈ.వి.వి. సత్యనారాయణ,బొంతు బహ్మయ్య,కే. విశ్వనాథం,కాశి వెంకటరావు,గోగి శ్రీరామ్మూర్తి,వి. శ్యామలరావు,జి. ఆనందరావు,కే.వి.ఎస్. దుర్గారావు, జి.భాస్కరరావు, ఎస్.రత్నప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# జూదం, కోడి పందాలపై కఠిన చర్యలు తీసుకుంటాం

## ఎటపాక సరిహద్దుల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేదు

### ఎటపాక ఎస్సై హెచ్చరిక



**చింతూరు, పెన్, పవర్, జూన్ 29:**
ఎటపాక సరిహద్దు ప్రాంతాల్లో పేకాట, కోడి పందాల వంటి అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎటపాక ఎస్సై అప్పల రాజు స్పష్టం చేశారు. ఆదివారం ఓ పత్రికా ప్రకటనలో ఆయన ఈ హెచ్చరిక జారీ చేశారు.ప్రాంతంలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ విభాగం పటిష్ఠ చర్యలు తీసుకుంటోందని, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. గ్రామాల్లో అసాంఘిక చైతన్యం పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు నిర్వహిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. జూదం, కోడి పందాలు వంటి అక్రమాల వల్ల గ్రామీణ జీవనశైలి దెబ్బతింటుందనీ, యువత భవిష్యత్తు కోల్పోతుందని ఎస్సై అప్పల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి, శాంతియుత వాతావరణం కొనసాగించేందుకు సహకరించాలని ఆయన తెలిపారు.

# మీరు కూలుస్తారా లేక మమ్మల్ని కూల్చమంటారా

## ఏజెన్సీలో అక్రమ నిర్మాణాలపై ఆదివాసుల సంచలన డిమాండ్



**చింతూరు, పెన్ పవర్, జూన్ 29:**
కోర్టు ఉత్తర్వులు పాటించలేని అధికారులకు కూల్చే అధికారం ఎందుకు ఉండాలి మాకు అధికారాన్ని అప్పగించండి మేమే కూలుస్తాం అంటూ ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను గర్జించారు. గంగవరం మండలం చిన్న గార్లపాడు గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ (274/16) ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోర్టులు, ప్రభుత్వ జీవోలు, ఏజెన్సీ చట్టాలు ఏమాత్రం లెక్కచేయకుండా



అధికారులు, ప్రజాప్రతినిధులు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. అక్రమ కట్టడాలను తొలగించాల్సిన అవసరం ఉన్నా, కొన్ని చోట్ల రహస్యంగా కూల్చడాలు, మరికొన్ని చోట్ల నాన్ ట్రైబల్స్‌కు మినహాయింపులు ఇస్తూ తాళాలు దొంగలకే ఇచ్చినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ మాటలలో స్థిరత లేదని, మొదట 50 అడుగులు, తర్వాత 100 అడుగులు, చివరికి 30 అడుగుల వరకే కూల్చుతామంటూ వాదన మారడాన్ని హాస్యాస్పదంగా అభివర్ణించారు. ఈ కొలతలు ఇచ్చిన తీర్పు ఏదో చెప్పాలి అంటూ చక్కని శాతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల తీరుపైనా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్కొక్కరొక విధంగా స్పందిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, ఎవరు కూల్చద్దంటున్నారు, ఎవరు ఆలస్యమంటున్నారు, మరొకరు మినహాయింపులు ఇవ్వాలంటూ మాట్లాడుతున్నారు అని వివరించారు. ఇటువంటి రాజకీయ కలకలంలో న్యాయం గిరిజనాలకు దూరమవుతోందని వాపోయారు. అక్రమ కట్టడాల తొలగింపు ప్రక్రియను ఉద్యమంగా మార్చి ముమ్మరం చేయనున్నట్టు ఆయన హెచ్చరించారు. ఇకపై ఇక ఇక లేదు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజాప్రతినిధుల ఇళ్ళ వద్ద ముట్టడులు చేయడమే మా మార్గం అని స్పష్టం చేశారు. రోడ్డు వైండింగ్ పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న అధికారులపై తీవ్ర ఆరోపణలు చేశారు.నాన్ ట్రైబల్స్‌కు కూడా ఆయన సందేశం పంపిస్తూ బ్రోకర్లను నమ్మకండి, సెటిల్మెంట్ల పేరిట డబ్బులు మోసపోవద్దు. ఈ రోజు కాదు కానీ రేపు తప్పక కూల్చాల్సిందే అని హెచ్చరించారు.అంతేకాదు, మైదాన ప్రాంతాల నుండి ఏజెన్సీలోకి వలసలు కొనసాగితే ఆదివాసుల హక్కులు, భవిష్యత్తు చెరిపోతుందని చెబుతూ, ప్రభుత్వం దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉన్న ఆక్రమణదారులను మైదాన ప్రాంతాలకు తరలించాలని, లేకపోతే కూల్చే అధికారాన్ని గిరిజనులకే ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో పరిషత్ డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు, ప్రధాన కార్యదర్శి జోడి ప్రదీప్ కుమార్ దొర, నాయకులు పీట ప్రసాదు, జోడి ఏడుకొండల రావు దొర, కలుముల ప్రసాద్ దొర, పండు ధర, కారం సతీష్ కుమార్ దొర, పరదా శివరామకృష్ణ దొర తదితరులు పాల్గొన్నారు.

# జూలై ఒకటిన మలకపల్లి గ్రామంలో సీఎం పర్యటన

## పెన్షన్ పంపిణీ, మార్గదర్శుల, లబ్ధిదార కుటుంబాలతో ముఖాముఖి - కలెక్టర్ పి.ప్రశాంతి









**కొవ్వూరు, పెన్ పవర్, జూన్ 29:**
తూర్పు గోదావరి జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాళ్లపూడి మండలం, మలకపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో, అనంతరం పి4 గ్రామ సభలో పాల్గొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలియ చేశారు. ఆదివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సమన్వయ శాఖల అధికారులతో జూలై ఒకటి మంగళవారం సీఎం పర్యటన నేపథ్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలో తాళ్లపూడి మండలం, మలకపల్లి గ్రామంలో పర్యటన నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్ల విషయంలో జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని తెలియచేశారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, డిఆర్వో టి.సీతారామమూర్తి, ఆర్డీవో రాణి సుస్మిత, సిపివో ఎల్.అప్పల కొండ, డిఆర్డిఏ పిడి ఎన్వివిఎస్ మూర్తి, డీఐపిఆర్వో కె.లక్ష్మీ నారాయణ, హౌసింగ్ పిడి ఎస్.భాస్కర్ రెడ్డి, డిటిసి ఆర్.సురేష్, డీఎంహెచ్వో కే.వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ ఎస్బివి రెడ్డి , ఇతర జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, ఎంపిడివో లు, తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్దనే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలియచేయడం జరిగింది అని పేర్కొన్నారు. పర్యాటనలో భాగంగా గ్రామ సభలో మార్గదర్శులుతో, లబ్ధిదార కుటుంబాలతో ముఖాముఖి కార్యక్రమంలో సీఎం పాల్గొనడం జరుగుతుందని పేర్కొనడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని, భద్రతా పరమైన ఏర్పాట్లు, గ్రామసభ తదితర అంశాలపై హెలిప్యాడ్, రూట్ మ్యాప్ పై, మెడికల్ క్యాంపు ఏర్పాటు, అగ్ని మాపక వ్యవస్థ ఏర్పాట్లు, విద్యుత్ సరఫరాపై కలెక్టర్ సూచనలు చెయ్యడం జరిగింది. అనంతరం క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి వెళ్ళడం జరిగింది. ఈ పర్యటన పూర్తి స్థాయిలో విజయవంతం చేయడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. రానున్న 24 గంటల సమయాన్ని వృధాపోకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే పెన్షన్ పంపిణీ కోసం లబ్ధిదారులు గుర్తింపు, మార్గదర్శులతో, లబ్ధిదార కుటుంబాలతో ముఖ్యమంత్రి ముఖాముఖి సంబంధించి జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, డిఆర్డిఏ పిడి లు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. గ్రామ సభ వేదిక ద్వారా ప్రజలను, గ్రామస్తులను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశం ఇవ్వడం జరుగుతుందని, అందు కోసం ఆర్ అండ్ బి అధికారులు సభా వేదిక, హెలిప్యాడ్ ఏర్పాట్లను పూర్తి చేసి, భద్రత సిబ్బందికి వివరాలు వెల్లడించాలన్నారు.

సౌండ్ సిస్టమ్, డిజిటల్ స్క్రీన్, ప్రత్యక్ష ప్రసారం, మీడియా సమన్వయం తదితర అంశాలను సమాచార శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు అన్ని విధాలుగా పకడ్బంది ఏర్పాట్లు చెయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రోటోకాల్ అనుసరించి ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాల్సి ఉందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, కొవ్వూరు శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఎస్పీ డి.నరసింహా కిషోర్, కొవ్వూరు డీఎస్పీ, కొవ్వూరు నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇంచార్జీ, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి మలకపల్లి గ్రామంలో కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది.

# అగ్నికి ఆహుతి అయిన ఇల్లు

## - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం నాయకులు

**కూనవరం,పెన్ పవర్,జూన్ 29.**
మండలంలోని పెద్ద ఆర్కుర్ గ్రామపంచాయతీ పరిధిలోని గండి కొత్తగూడెం గ్రామంలో అగ్ని ప్రమాదానికి తాటాకు ఇల్లు దగ్ధం.వివరాల్లోకి వెళ్తే గండి కొత్తగూడెం గ్రామానికి చెందిన తెల్లం వెంకయ్య అనే నిరుపేద గిరిజనుడి ఇల్లు అగ్నికి అహుతి అయింది.అగ్నికి ఇల్లు ఆహుతి కావడంతో కట్టుబట్టలతో బయట పడ్డామని బాధితులు అన్నారు.బాధితుని సమాచారం తెలుసుకున్న సీపీఎం పార్టీ



నాయకులు పరామర్శించారు.స్థానిక సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ బాధితుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని పక్కా ఇల్లు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక విఆర్ఓ రాజారావు మరియు సిపిఎం పార్టీ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు,మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, మండల గిరిజన సంఘం నాయకులు తెల్లం తమ్మయ్య, పొడియంరామారావు, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్వేది శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి సేవలో ఎలక్షన్ కమిషనర్ నీలం సాహ్ని





**అమలాపురం/ సఖినేటిపల్లి పెన్ పవర్, జూన్ 29:**
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయం లో ఆంధ్ర ప్రదేశ్ ఎలక్షన్ కమిషనర్ నీలం సాహ్ని శ్రీ స్వామివారి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు కుటుంబ సమేతంగా చేసినారు. రాజ్యలక్ష్మి దేవి కి కుంజమ పూజలుచేసి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస కిరణ్ శేష వస్త్రాలు, వేదాశిర్వాదం అందించినారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకట ప్రసాద్ శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేసినారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వెంకటేశ్వరావు, ఆర్ ఐ రామరాజు, వీఆర్వో ప్రసాద్, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. శ్రీ స్వామి వారి ప్రసాద విక్రయములు, ప్రత్యేక దర్శనములు, వివిధ సేవల ద్వారా రూ.1,12,272. లు, అన్నదాన ట్రస్ట్ విరాళముల ద్వారా రూ.1,13,067 లు, వెరశి మొత్తం రూ.2,25,339 లు ఆదాయం వచ్చినట్లు అసిస్టెంట్ కమిషనర్ వెంకట ప్రసాద్ తెలియజేశారు.

# రావిగొప్ప గ్రామంలో జులై 7న ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణకు ఏర్పాట్లు షురూ

## గ్రామస్థుల నూతన కమిటీ నిర్మాణం

**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్ 29:**
ప్రముఖ దళిత ఉద్యమకారుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, వచ్చే నెల జూలై 7వ తేదీన జరగబోయే ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని మరియు ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఆదివారం రావిగొప్పు గ్రామంలో ఏర్పాట్లు మొదలయ్యాయి. ఈ మేరకు గ్రామంలోని పెద్దలు, యువకులు, సంఘ నాయకులు సమావేశమై గ్రామ స్థాయిలో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. గ్రామస్థులతో చర్చించి ఏర్పాటు చేసిన కమిటీలో గంగోలు రాఘవేంద్ర వర్మ మాదిగను అధ్యక్షునిగా, కండేలి పవన్ కుమార్ మాదిగను ఉపాధ్యక్షునిగా ఎంపిక చేశారు. వీరితో పాటు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పడింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జూలై 7న జరిగే కార్యక్రమాన్ని గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, మందకృష్ణ మాదిగ సేవలకు తగిన గౌరవం కల్పించాలని అన్నారు.ఈ కమిటీ ఇంచార్జ్ సభ్యులు, ఎమ్మార్పీఎస్ నాయకులుకనపాల పెద్దిరాజు మాదిగ, టి. శేఖర్ మాదిగ, ఆకుమర్తి పెద్దిరాజు మాదిగ,చదలవాడ మనోహర్ మాదిగ పాల్గొన్నారు.



# ఎల్‌ఓసి అందజేత

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 29:**
ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందిం చడంలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. 15వ వార్డు సవిత్ర పేటకు చెందిన సమయం జయవిష్ణు బ్రెయిన్ ఆపరేషన్ నిమిత్తం వారి కుటుంబ సభ్యులు 15 రోజుల క్రితం స్థానిక ఎమ్మెల్యేని కలవగా సీఎం సహాయనిధి నుండి రెండున్నర లక్షల రూపాయల విలువైన ఎల్‌ఓసిని మంజూరు చేయించారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుని తండ్రికి బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదగా ఎల్ ఓ సి అనుమతి పత్రంను అందజేశారు.ఈ సందర్భంగా ఎల్‌ఓసి ని మంజూరు చేయించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కి, వార్డు ఇంచార్జ్ అడబాల రామారావు కి ప్రత్యేక కృతజ్ఞతలు



తెలిపారు.ఈ కార్యక్రమంలో అడబాల రామారావు, వర్తనపల్లి కాశి,అడపా ప్రసాద్,పుల్లా బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, బైనపాలేపు ముఖేష్, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, గుండుమొగుల సురేష్, అడబాల నారాయణమూర్తి, మద్దాల మణికుమార్, అడబాల మురళి,అడ్డగర్ల సూరి,యాంత్రపాటి రాజు, చాపల రమేష్,గట్టిం నాని,కామిశెట్టి శ్రీను, కాజులూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### అంతర్వేది శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి సేవలో

# ఎలక్షన్ కమిషనర్ నీలం సాహ్ని



**అమలాపురం/ సఖినేటిపల్లి పెన్ పవర్, జూన్ 29:**
డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయం లో ఆంధ్ర ప్రదేశ్ ఎలక్షన్ కమిషనర్ నీలం సాహ్ని శ్రీ స్వామివారి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఆలయ సాంప్రదాయ ప్రకారం పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు కుటుంబ సమేతంగా చేసినారు. రాజ్యలక్ష్మి దేవి కి కుంజమ పూజలుచేసి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస కిరణ్ శేష వస్త్రాలు, వేదాశిర్వాదం అందించినారు. అసిస్టెంట్ కమిషనర్ వెంకట ప్రసాద్ శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేసినారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వెంకటేశ్వరావు, ఆర్ ఐ రామరాజు, వీఆర్వో ప్రసాద్, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. శ్రీ స్వామి వారి ప్రసాద విక్రయములు, ప్రత్యేక దర్శనములు, వివిధ సేవల ద్వారా రూ.1,12,272. లు, అన్నదాన ట్రస్ట్ విరాళముల ద్వారా రూ.1,13,067 లు, వెరశి మొత్తం రూ.2,25,339 లు ఆదాయం వచ్చినట్లు అసిస్టెంట్ కమిషనర్ వెంకట ప్రసాద్ తెలియజేశారు.

### చట్టబద్ధ గ్రామ పాలన దిశగా

# చట్టి గ్రామసభ చైతన్యం

**పెసా గ్రామసభలో వలసల నియంత్రణ, బినామీల తొలగింపుపై కీలక నిర్ణయాలు**

**చింతూరు, పెన్ పవర్, జూన్ 29:**
చట్టి గ్రామపంచాయతీలో ఆదివారం నిర్వహించిన పెసా గ్రామ సభలో గ్రామస్థుల సమక్షంలో గ్రామ పాలన నిబంధనలపై విశదంగా చర్చించబడింది. ఈ సమావేశం ద్వారా గ్రామ స్వరాజ్యం, స్వతంత్ర పాలనకు బలమిచ్చే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాక, గ్రామాభివృద్ధి లక్ష్యంగా పలు కీలక తీర్మానాలు తీసుకోవడం



జరిగింది.గ్రామ సభలో ముఖ్యంగా వలసలను అరికట్టే అంశం, బినామీల వ్యవహారం, భూస్థల యాజమాన్యాల ఆధారంగా వ్యాపార లైసెన్సులు మంజూరు చేయడం వంటి అంశాలపై చర్చ సాగింది.
గ్రామంలో ఎవరైనా భూముల బినామీలుగా, వ్యాపార బినామీలుగా వ్యవహరిస్తే వారు స్వచ్ఛందంగా వైదొలగాలని పిలుపునిచ్చారు.అలాగే, పంచాయతీలో ప్రస్తుతం నడుస్తున్న వ్యాపార సముదాయాలను పరిశీలించి, కచ్చితంగా పట్టా భూముల్లో ఉన్న షాపులకు మాత్రమే లైసెన్సులు మంజూరు చేయాలని, పట్టా లేని భూముల్లో నెలకొన్న వ్యాపార కేంద్రాలను గుర్తించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. గ్రామ పరిధిలో లభ్యమయ్యే ప్రకృతి వనరులను ప్రాధాన్యంగా స్థానిక గిరిజనులకే ఉపయోగించే అవకాశం కల్పించి, వారి ఆధారిత జీవనోపాధిని పరిరక్షిస్తూ స్వదేశీ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే దిశగా గ్రామ సభ ప్రతిజ్ఞ తీసుకుంది.ఈ గ్రామ సభలో పెసా కమిటీ సభ్యులలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మారుమూల ప్రాంతాల వారికి గుర్తింపునిస్తున్న నరేంద్ర మోడీ

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 29:**
ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం వేదిక గా దశాబ్ద కాలంగా దేశం నలుమూల ల యువత, కళాకారులు, ఆదర్శ రైతులు, ఉపాధ్యాయులు, మహిళలు వారి నైపుణ్యాన్ని కళలను గుర్తించి దేశవ్యాప్తంగా వారికి ప్రత్యేక గుర్తింపునిస్తున్నారని బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ శ్రీ ఈతకోట తాతాజీ అన్నారు. మన్ కీ బాత్ వేదిక ద్వారా సమాజంలోని అనేకమంది వృత్తులను వారి ప్రత్యేకతలను తెలుసుకొని వారికి గుర్తింపుతో పాటు చేయూతనిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ఆదర్శనీయులని కొనియాడారు. 1975లో నాటి ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా రాజ్యాంగాన్ని తుంగలోకి దేశంలో అత్యవసర పరిస్థితిని విధించి లక్షలాదిమంది ప్రజాస్వామ్య వాదులను ప్రజలను జైలు పాలు చేశారని విమర్శించారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సంసద్ హత్యా దివస్ పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బిజెపి పార్లమెంటరీ మీడియా ఇన్చార్జి నరసయ్య సోమేశ్వర మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతినెల ఆఖరి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా ఎంతో మందికి చైతన్యవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో వివిధ రంగాల నైపుణ్యం ప్రత్యేకత కలిగిన వారికి గుర్తింపు ఇచ్చి వారిని ప్రోత్సహించే విధంగా చేయూతనివ్వడం హర్షణీయమన్నారు. గతంలో ఎన్నడూ



లేనివిధంగా ఇటువంటి కార్యక్రమం ప్రజలను చైతన్యవంతం చేస్తుందన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 123 నెలలుగా నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమం దేశం వ్యాప్తంగా ఎంతో ప్రజలను పొందిందన్నారు. కొండల్లో కోనల్లో గ్రామీణ ప్రాంతాల్లో మారుమూలన ఉన్న నైపుణ్యం కలిగిన రైతులు యువత మహిళలు కళాకారులు లను గుర్తించి వారికి దేశవ్యాప్తంగా ఆశ్చర్యం కల్పిస్తున్నారు నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. గొప్పనరేంద్ర మోడీ ఉన్న ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు మన్ కి బాత్ ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సింగం జగపతి రామయ్య, కో కన్వీనర్ రామ గాని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులు చిట్యాల రాంబాబు, గరగ ప్రసాద్, కార్యదర్శులు తుమరాడ చిన్న, కసిరెడ్డి నాగదుర్గ, మహిళా మోర్చా నాయకురాలు గోక మహాలక్ష్మి, యువ మోర్చా నాయకులు కంచర్ల రాజా, భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు పడాల శ్రీనివాస్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడి విషాద మరణం

**నిర్లక్ష్యం మృత్యువుకు దారితీసింది**

**ఏ క్షణం ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు**

**వర్షకాలంలో హీటర్ వాడకానికి తగిన జాగ్రత్తలు తీసుకోండి**

**చింతూరు, పెన్ పవర్, జూన్ 29:**
వంకగూడెం గ్రామంలో శనివారం ఉదయం ఓ యువకుడి విద్యుత్ షాక్‌తో మృతి చెందడం కలకలం రేపింది. మడవి కృష్ణబాబు (వయసు 25) అనే యువకుడు స్థానానికి నీటిని వేడిచేయడానికి ఉపయోగించిన హీటర్‌ను నీటిలో ఉంచి, తిరిగి తీయబోయే సమయంలో జరిగిన ప్రమాదంతో ప్రాణాలు కోల్పోయాడు. విషాద సంఘటన ఉదయం 6:30 గంటలకు చోటు చేసుకుంది. పేక పంచాయతీ పరిధిలోని వంకగూడెం గ్రామానికి చెందిన కృష్ణబాబు, కుటుంబంలో ముగ్గురు సంతానంలో ఒకడు.





చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన ఈ కుటుంబానికి తల్లి దూలమ్మే ఆధారం. ఇద్దరు అక్కలు, ఓ తమ్ముడు ఉన్నారు. వేడి నీటి కోసం వేసిన హీటర్ వర్షకాలంలో తడిగా ఉండటం, భద్రతా జాగ్రత్తల లేమి కారణంగా విద్యుత్ ప్రవాహం ఊహించని విధంగా కృష్ణబాబును బలిగొంది. ఈ ఘటనపై చింతూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ విషాదకర సంఘటన ప్రతి ఇంటికి గమనికగా నిలవాలి. వర్షాకాలంలో నీటి సరఫరా, విద్యుత్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి.ఏ క్షణం ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు. అనే వాక్యం ఈ ఘటనను సాక్షాత్కారం చేస్తోంది.

### మండపేట ఎస్సీ పేటలో ఎమ్మార్పీఎస్

# మండల కమిటీ సమావేశం

**నూతన కార్యవర్గం ఎన్నిక**

**మండపేట.పెన్ పవర్.జూన్ 29 :**
ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం బుధవారం స్థానిక ఎస్సీ పేట కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సామ్రాట్ కే.బి. మధు (మాదిగ జిల్లా ఇన్‌చార్జ్), డాన్ సూరి (జిల్లా కో ఇన్‌చార్జ్) హాజరయ్యారు. అలాగే ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సవరపు భైరవమూర్తి మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దూలి జయరాజు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నేదునూరి రాజేష్, టౌన్ కమిటీ ఇన్‌చార్జ్ గాలింకి నాగేశ్వరరావు మాదిగ, చింతపర్తి హరీష్ కుమార్ మాదిగ, దూలి అన్నవరం మాదిగ, గూడల ప్రసాద్ మాదిగలు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం, షష్టిపూర్తి సందర్భంగా జూలై 7న ఘనంగా నిర్వహించాలని వారు పిలువు నిచ్చారు. ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ, కేక్ కట్ చేసి స్వీటు పంచడం, మొదటి తరం నాయకులను సన్మానించడం, అన్ని వర్గాల నాయకులను ఆహ్వానించడం, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. డాక్టర్ సామ్రాట్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సమ సమాజ స్థాపన కోసం ముందుకు వెళ్లడానికి అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాల సానుభూతిపరులు, అన్ని పార్టీల నాయకులు కలసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

**ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏర్పాటు.**

ఆ పార్టీ నూతన కమిటీని ఏర్పాటైంది. పట్టణ అధ్యక్షునిగా గోసాల వినయ్ కుమార్ ఎన్నుకున్నారు. గోడల ప్రసాద్ ను ఉపాధ్యక్షుడిగా నియమించారు. ప్రధాన కార్యదర్శిగా గాలింకి చరణ్ తేజ, కార్యదర్శిగా అరిపేరాళ్ళ రవి కుమార్, సహాయ కార్యదర్శిగా అయినవిల్లి విజయ్ కుమార్ ను, శెట్టి నితిన్ ను కోశాధికారిగాను ఎన్నుకున్నారు. అలాగే పాపగంటి చరణ్, కాకిలేటి ఆనందరావులను ఎడ్యుకేట్ మెంబర్లుగా నియమించారు.

**ఎం ఎస్ ఎఫ్ నూతన కమిటీ..**

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ( ఎం ఎస్ ఎఫ్ ) కమిటీకి సంబంధించి నూతన అధ్యక్షుడిగా తొత్తరమూడి సురేంద్రను ఎన్నుకున్నారు. పెనుముచ్చి కార్తీక్ ఉపాధ్యక్షుడుగాను, ప్రధాన కార్యదర్శిగా మోరంపూడి ప్రసాద్, కార్యదర్శిగా చాపల సతీష్, కోశాధికారిగా పలివెల సతీష్ లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఎస్సీ పేట ప్రాంతానికి చెందిన ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, పీజీ, బీటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.



### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

# భూమి ఆక్రమణ

**ఆరోగ్య కేంద్రానికి మెరుగైన సదుపాయాలు కల్పించండి మహాప్రభు**

**ప్రభుత్వ ఉన్నత అధికారులు కోరిన ప్రజలు**









**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 29**
ఆత్రేయపురం మండలం ర్యాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుస్థితి – విషసర్పాల ఆశ్రయం, భూమి ఆక్రమణలు కలకలం, కోటి 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు నిత్యం ఆరోగ్య సేవలు అందించాల్సిన సమయంలో, ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. నిర్మాణ లోపాలు, నిర్వహణా నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రి భవనం విషసర్పాలకు ఆశ్రయంగా మారిన దృశ్యాలు స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. భవనం చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో సురక్షితత లోపించి, మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు. పై అంతస్తు ఉన్నా మెట్లు లేవు, టాయిలెట్లలో విద్యుత్ సదుపాయాలు లేవు. వేసవిలో నీడ లేదు, వర్షాకాలంలో నీరు గదుల్లోకి చొరబడి మందులు, ఫైల్స్ నాశనమవుతున్నాయి.మరోవైపు ఆసుపత్రికి కేటాయించబడిన 2 ఎకరాలు 16 సెంట్లు భూమిలో ఎక్కువ భాగం ఆక్రమణకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. భవిష్యత్తులో ఆసుపత్రి విస్తరణ, పార్కింగ్, ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటుకు ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. ఆత్రేయపురం మాజీ వైస్ ఎంపీపీ మెర్ల నాగేశ్వరరావు,ప్రజల డిమాండ్ చేశారు.ఆసుపత్రి చుట్టూ తక్షణమే ప్రహరీ గోడ నిర్మించి,పై అంతస్తుకు మెట్లు నిర్మించాలిటాయిలెట్లలో విద్యుత్ సదుపాయం కల్పించాలి.శు ద్ధి చర్యలు, పాముల నివారణ చర్యలు చేపట్టాలి.ఆక్రమణలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలిభవిష్యత్ అవసరాల కోసం ఆసుపత్రి భూమిని రిజర్వ్ చేయాలి. ఈ హాస్పిటల్‌పై 12 సచివాలయాల ప్రజలు ఆధారపడుతున్నప్పటికీ, అధికారుల నిర్లక్ష్యం ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తోందని స్థానిక సంఘాలు, యువసేనలు, ఆరోగ్య కార్యకర్తలు గట్టిగా పిలుపునిస్తున్నాయి. తక్షణమే ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ, జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు పండా కిష్టయ్య



కూనవరం,పెన్ పవర్,జూన్ 29.

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫేథరేషన్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల ప్రాంతీయ కార్యవర్గ సమావేశం కూనవరం మండలంలోని జిపిఎస్ టేకులబోరు పాఠశాలలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పి కన్నారావు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం అల్లూరి జిల్లా యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు పండా కిష్టయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా విధులు నిర్వహిస్తూ పనిచేయాలని అన్నారు.భవిష్యత్ లో ప్రభుత్వ పాఠశాల మనుగడ రోజూ రోజకు ప్రశ్నర్థకంగా మారుతుందనీ,ప్రభుత్వ పాఠశాలలను రక్షించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సభ్యులు ముత్తయ్య, జగదీష్, డివివి సత్యనారాయణ,బ్రహ్మయ్య, రాజారావు,రాజు,అజయ్, నాగదుర్గ, కుమారి, శాంతి, మహేతి, చందర్ రావు,ఎస్. నాగేశ్వరావు,ఐటిడిఏ సబ్ కమిటీ సభ్యులు యు. వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న వసతి గృహాలకు 9,90,000 రూ, విరాళం

## స్వామివారి అష్టోత్రం నిత్య కళ్యాణంలో అత్యధిక సంఖ్యలో భక్తులు





ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 29

ఏడువారాల వెంకన్న సన్నిధిలో అష్టోత్తర పూజ, నిత్య కళ్యాణంలో భక్తుల సమాహారం – వసతి గదుల నిర్మాణానికి రూ. 9,90,000 విరాళంతిరుపతి, ఏడువారాల వెంకన్న ఆలయం: స్వామివారి సన్నిధిలో భక్తుల నిబద్ధతకు నిదర్శనంగా, ఇటీవల జరిగిన అష్టోత్తర శతనామ పూజ, నిత్య కల్యాణ సేవ కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి వసంత మండపం వద్ద జరిగిన ఈ ప్రత్యేక పూజలలో భక్తుల సందడి అధికంగా కనిపించింది.ఈ సందర్భంగా విశాఖపట్నం, కె ఆర్ ఎం కాలనీ నివాసితులు, కీ.శే. కుమారి బలభద్రుని వెంకట నాగ సత్య సాయి సిరి అంజన డాక్టర్ ఆఫ్ మాధవరావు, విజయలక్ష్మి దంపతులు) వారి కుటుంబ సభ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో 9,90,000 రూ,విరాళంను ఆలయ అభివృద్ధి కోసం అందజేశారు.ఈ విరాళాన్ని శ్రీ వెంకటేశ్వర స్వామివారి వసతి గదుల (కాటేజ్ రూమ్స్) నిర్మాణానికి ఉపయోగించనున్నారు. ఆలయ ఉప కమిషనర్ ఎన్ ఎస్ చక్రధర్ రావు, కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తుల భాగస్వామ్యం, సంప్రదాయ పూజాకార్యక్రమాలు, సేవా దృక్పథం భక్తుల భవన నిర్మాణానికి తోడ్పడిన విధానం ప్రశంసలకి పాత్రమవుతున్నాయి.



## కళల ద్వారా శిఖరాల అధిరోహణ సులభం

మనస్తత్వవేత్త శ్యామ్ జాదూగర్





ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 29

చదువుతోపాటు కళల్లో నైపుణ్యం సాధించడం విద్యార్థులకు భవిష్యత్ విజయాలకు మార్గం తీయగలదని ప్రముఖ మనస్తత్వవేత్త చింతా శ్యామ్ కుమార్ (శ్యామ్ జాదూగర్) పేర్కొన్నారు. విద్యార్థులు తమకు ఇష్టమైన కళలతో మానసిక ఒత్తిడిని తగ్గించుకొని, చదువుపై దృష్టి పెంచుకోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఆయన, ఇటీవలే ట్రిబుల్ ఐటీ లో ప్రవేశం సాధించిన ఇద్దరు విద్యార్థినులు పెండం నాగేశ్వరి, కోపెల్ల భారతిల విజయాన్ని ప్రస్తావిస్తూ, వారు డాన్స్‌లో ప్రతిభ కనబర్చుతూ మానసిక బలాన్ని పెంపొందించుకొని, చదువులోనూ ఉత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు.ఈ ఇద్దరూ "అను సకల కళల ఉచిత శిక్షణా కేంద్రం" లో శిక్షణ పొందిన చిన్నారులే కావడం గమనార్హం. వారి విజయాన్ని పురస్కరించుకుని అన్నపూర్ణ డే కేర్ హోమ్ లో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు శ్యామ్, అన్నపూర్ణ, డాక్టర్ మోహిత్, తేజశ్రీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగేశ్వరి, భారతి మాట్లాడుతూ "డాన్స్ వల్ల మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. మానసిక ఒత్తిడి తగ్గిపోయి, చదువుపై మనస్సు కేంద్రీకృతమైంది. అందువల్లే ట్రిబుల్ ఐటీకి ఎంపిక అవ్వగలిగాం" అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు వృద్ధులతో కలిసి అల్పాహారం సేవించి, తమ ఆనందాన్ని పంచుకున్నారు. విద్యార్థుల విజయాలు మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని శ్యామ్ పిలుపునిచ్చారు.

## గిల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో జగ్గంపేట జట్టు విజయం

జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 29:

జగ్గంపేటలో ఈనెల 12వ తేదీన ప్రారంభమైన కోరాడ సాయిరాం శ్రీనివాస్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. గుర్రంపాలెం రోడ్డులోని బాలాజీ రైస్ మిల్ ఎదురుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రాంగణం వద్ద 34 టీంలు పాల్గొనగా జగ్గంపేట టీం విన్నర్స్ గా, గుర్రప్పాలెం టీం రన్నర్స్ గా నిలిచారు. విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట టిడిపి మండల అధ్యక్షులు మారిశెట్టి భద్రం హాజరయ్యారు.





క్రికెట్ పై ఎంతో మక్కువతో ఉండే జగ్గంపేటకు చెందిన యువకుడు సాయిరాం ఇటీవల మృతి చెందడంతో ఆ యువకుడు తండ్రి కోరాడ సుబ్బారావు, కుటుంబ సభ్యులు, స్నేహితుల ఆధ్వర్యంలో కోరాడ సాయిరాం శ్రీనివాస్ (గిల్) జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ యొక్క క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా సాయిరాం శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా విన్నర్స్ గా నిలిచిన జగ్గంపేట టీంకు షీల్డ్ తో పాటు రూ. 25,555 నగదు బహుమతి అందజేశారు. అదేవిధంగా రన్నర్స్ గా నిలిచిన గుర్రపాలెం టీంకు రూ.15,555 నగదు తో పాటు షీల్డ్ ను అందజేశారు. 3వ ప్రైజ్ మనీ రూ 5555 అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రోతు శ్రీను, కొండ్రోతు పైడియ, ప్రేమ స్వరూప్ బుజ్జి, ఆర్గనైజింగ్ టీం ఆలీషా, కిరణ్, పీలా మణికంఠ, జాన్, పప్పి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలోని అనుమతిలేని గ్రావెల్ మట్టి తవ్వకాలు

ఐదు ట్రాక్టర్లు, ఒక పొక్లెయిన్ స్వాధీనం





రాజవొమ్మంగి, పెన్ పవర్ జూన్ 29

రాజవొమ్మంగి మండలం ముర్లవానిపాలెం శివారులో అనుమతి లేకుండా గ్రావెల్ మట్టిని తవ్వి తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు పొక్లినర్ వాహనాలను రెవెన్యూ శాఖ అధికారులు శనివారం పట్టుకున్నారు. ప్రభుత్వ భూమిలో తవ్వకాలు జరుగుతున్నట్టు సమాచారం అందిన వెంటనే రంపచోడవరం సబ్ కలెక్టర్ డి. కల్పశ్రీ ఆదేశాల మేరకు రాజవొమ్మంగి తహసీల్దార్ అల్లు సత్యనారాయణ తన సిబ్బందితో కలసి రంగంలోకి దిగారు. ఘటన స్థలంపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన అధికారులు ఐదు ట్రాక్టర్లు, ఒక పొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకొని, వాటిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వాహనాల యజమానులు గ్రావెల్ మట్టిని ఒక ఇంటి అవసరానికి తరలిస్తున్నామని చెప్పారు. వాస్తవంగా ఇది అనుమతి లేకుండా జరుగుతున్న తవ్వకమని అధికార వర్గాలు భావిస్తున్నాయి.ప్రస్తుతం వాహనాలే అదుపులోకి తీసుకోబడినప్పటికీ, ఆదివారం సెలవు కావడంతో తదుపరి చర్యలపై స్పష్టత రావాల్సి ఉంది. దీనిపై అధికారులు సమగ్రంగా విచారణ.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటారని స్థానికులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

## చిన్న, సన్న, కౌలు రైతుల హక్కుల కోసం జూలై 3న గంగవరంలో భారీ సదస్సు

కె గంగవరం పెన్ పవర్ జూన్ 29:

ఆంధ్రప్రదేశ్‌లోని చిన్న, సన్న, కౌలు రైతుల హక్కుల కోసం శ్రద్ధగల సంఘాలు జూలై 3న గంగవరం మండల కేంద్రంలో భారీ సదస్సును నిర్వహించనున్నాయి.అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకే ఎంఎస్)ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుండి రైతు సంఘాల ప్రతినిధులు, ఉద్యమ నేతలు, ప్రజాసంఘాలు, ప్రగతిశీల కార్యకర్తలు హాజరవుతారు.ఈ సందర్భంగా ఐ.ఎఫ్.టి.యూ ఉమ్మడి జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు వెంటపల్లి భీమా శంకరం మాట్లాడుతూ, "కౌలు రైతులు వ్యవసాయ రంగానికి వెన్నెముకలవంటివారు. కానీ వారికి చట్టపరమైన గుర్తింపు, రుణం, బీమా, నష్టపరిహారాలు లభించట్లేదు. 2011లో అమలులోకి వచ్చిన ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల రిజిస్ట్రేషన్ మరియు సంక్షేమ చట్టాన్ని పూర్తిగా అమలు చేయకపోవడంతో వేలాది మంది రైతులు లాభాల నుంచి, ప్రభుత్వ పథకాల నుంచి వంచితులవుతున్నారు" అని తెలిపారు.ఈ సమస్యల పరిష్కారానికి గ్రామ స్థాయిలో కౌలు రైతులను గుర్తించి, అధికారికంగా నమోదు చేయాలని, తగిన కార్డులు జారీ చేయాలని నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సదస్సులో చట్ట అమలుపై తీర్మానాలు, భవిష్యత్ ఉద్యమ దిశగా కార్యాచరణపై నిర్ణయాలు తీసుకోనున్నట్టు చెప్పారు.ఈ సదస్సును విజయవంతం చేయడానికి రామచంద్రపురం డివిజన్ కమిటీ, ప్రజాసంఘాలు, రైతు సంఘాలు, ప్రగతిశీల వ్యక్తులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, రైతు కూలీ సంఘం నాయకులు రావి భాను, సుందరపల్లి అప్పారావు, జనిపల్లి ప్రసాద్, ఖండవల్లి శ్రీనివాస్, కాలకూర్చ చిన్నారావు, ఖండవల్లి సత్యనారాయణ, మోరంపూడి సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



# దాడిశెట్టి రాజాను కలిసిన ముద్రగడ



**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 29:**
వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ను మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు రాజా నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు.బాబు ష్యూరిటీ గ్యారెంటీ మోసం. జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులపై చర్చించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా పార్టీని ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండేలా కృషి చేయడమే కాకుండా, సమన్వయంతో పనిచేసి రాష్ట్రానికి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని




మళ్ళీ ముఖ్యమంత్రిని చేసేవరకు లక్ష్యంగా పనిచేయాలని ముద్రగడ అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, గ్రామ గ్రామాన ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని రాజాకు ఈ సందర్భంగా గిరిబాబు తెలియజేశారు.వారి వెంట నరిసే శివాజీ, గౌతు స్వామి తదితరులు ఉన్నారు.

# అధ్వానంగా డ్రైనేజీ కాలువలు



**సీతానగరం, పెన్ పవర్, జూన్:29**
సీతానగరం మండలంలోని 21 గ్రామపంచాయతీలలో డ్రైనేజీ కాలవలో చెత్తాచెదారం చేరి అధ్వానంగా తయారు అయ్యాయని గ్రామస్తులు అంటున్నారు, ఎక్కడ చూసినా చెత్తాచెదారంతో కాలువల్లో మట్టి పేరుకు పోయి కుళ్ళి దుర్వాసన వెదజల్లుతుంది. ముక్కు మూతి మూసుకొని వెళ్లాల్సి వస్తుంది. కాలువలలో లార్వా చేరి దోమలు ఈగలు ప్రభలి ప్రజలు పిల్లలు దోమ కాటుకుగురై అనారోగ్యాన్ని గురిచేస్తుంది. దోమ కాటు వలన ప్రజానికం అనారోగ్యంతో ఆసుపత్రి పాలౌతున్నారు. ఇలాంటి పరిస్థితిలో చలి జ్వరం వచ్చి మలేరియా పై డెంగ్యూ డయేరియా చోకే ప్రమాదంవుంది. సీజనల్ వ్యాధులు చోకకుండా ఆరోగ్య సిబ్బంది వైద్య శిబిరంపెట్టి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. గ్రామపంచాయతీ వర్కర్లకు పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు సక్రమంగా ఇవ్వకపోవడంతో వారు విధులకు నామం పెట్టి సక్రమంగా పనిచేయకుండా నిమ్మకునీరేత్తినట్లు చోద్యం చేస్తున్నారు, గ్రామ పంచాయతీకి ప్రభుత్వ నిధులు లేక గ్రామ సర్పంచ్ సెక్రటరీలు బాధ్యత మరచి పట్టించుకోకపోవడం లేదని ఆరోపణలు ప్రజల నుండి వస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణలోపభూయిష్టంగా అంతం తామాత్రంగానే ఉంటుంది మైకులు పెట్టి చెత్త బండి వచ్చిందాని కేకలు పెట్టిన ఆచరించడం లేదని అపోహాలు నాయకులు అధికారులు మాటల్లో చెప్పుకోవడానికే శుభ్రత, పరిశుభ్రత , చేతల్లో మాత్రం ఎక్కడా కనిపించడం లేదని ప్రజలు గుసగుసలు ఆడుకుంటున్నారు, ప్రజల మొరను ఆలకించే నాధుడే లేడని వాపోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో వేచి చూద్దాం!

# మరిడమ్మ జాతరకు భక్తుల రద్దీ

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 29**
భక్తులపాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్న మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మరిడమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కురం విజయలక్ష్మి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బారికేడ్లు, క్యూలైన్లలో టెంట్లు నిర్మించారు. పలు స్వచ్ఛంధ సంస్థల



ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు, చంటి పిల్లలకు పాలు, పులిహోర ప్రసాదాన్ని పంపిణీ చేశారు. పెద్దాపురం డీఎస్పీ డి. శ్రీహరిరాజు పర్యవేక్షణలో సీఐ పి. విజయ్ శంకర్, ఎస్ఐ వెలుగుల సురేష్ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

# గిరిజన రేషన్ డీలర్స్ కష్టాలు.




- మూట మూస్తే గాని పూట గడవని బ్రతుకులు.
- కలసిలుగా మారిన గిరిజన డీలర్స్

**దుంబ్రిగుడ,పెన్ పవర్ జూన్ 29:** ఇటీవల ప్రభుత్వము 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు వికలాంగులకు రేషన్ డిపోలకు రాకుండా వారి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయాలన్న ఉద్దేశంతో ఈనెల 26 తారీకు నుంచి 30వ తేదీ వరకు ప్రకటించింది.వారి ఇంటి వద్దకు రేషన్ పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా గిరిజన రేషన్ డీలర్స్ లబ్ధిదారుల గ్రామానికి చేరుకొనుటకు సరైన రోడ్డు సౌకర్యం లేక పోవడం వల్ల కాలినడకన మూటలను మోసుకుంటూ కార్డుదారుని ఇంటికి చేరుకొనుటకు ఎన్నో కష్టాలు పడుతున్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా గిరిజన రేషన్ డీలర్స్ ఇంటి వద్దకే రేషన్ అందించడం జరుగుతుంది.ఈ ప్రాంతాము లో పనిచేసే గిరిజన రేషన్ డీలర్స్ చాలీచాలని కమిషన్ తో కుటుంబ పోషణ సాగిస్తున్నారు . గిరిజన ప్రాంతం అంటే సముద్రమట్టానికి కొన్ని వందల కిలోమీటర్ల ఎత్తు లో ఒక ప్రత్యేక భౌగోళిక వాతావరణం కొండలు గుట్టలు లోయలు వాగులు వంకలతో ఏర్పడి ఉంటుంది.ఇలాంటి ప్రాంతంలో పనిచేసే రేషన్ డీలర్స్ కి ప్రత్యేక ప్యాకేజీ ఉంటుంది..ఒక గ్రామాన్ని నుండి ఇంకో గ్రామానికి చేరుకొనుటకు సౌకర్యం ఉండదు. అభివృద్ధికి అమడ దూరం ఉంటుంది. మైదాన ప్రాంతం వల్లే చేరుకోవటానికి బండి ఓ బైకు కారో వేసుకుని సింపుల్ సిటీగా చేరుకునే మైదాన ప్రాంతాలు కావు. ఉత్తరాఖండ్, ఝార?ండ్, అస్సాం వంటి రాష్ట్రాలలో కొండ ప్రాంతం కలిగి ఉండటం వల్ల అక్కడ పనిచేసే రేషన్ డీలర్స్ కి క్వింటాకు 350 రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తున్నాయి. అదే తరహా ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన ప్రాంతం లో పనిచేస్తున్న గిరిజన రేషన్ డీలర్స్ కి క్వింటాకు 350 రూపాయలు ఎందుకు ఇవ్వటం లేదు ఇలాంటి ప్రాంతాలలో పని చేసే ఉద్యోగులకు ఏజెన్సీ అలవెన్స్ ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు ప్రభుత్వాలు కల్పిస్తుంటాయి. గిరిజనులమైన చిన్న తరహా ఉద్యోగులను అలవెన్సులు భీమ సౌకర్యాలు ప్రభుత్వాలు ఎందుకు కల్పించడం లేదు. ఇకనైనా ప్రభుత్వాలు మేలుకొని గిరిజన ప్రాంతంలో పనిచేసే గిరిజన రేషన్ డీలర్స్ కి క్వింటకు 350 రూపాయలు తో పాటుగా ఉద్యోగ భద్రతతో పాటు ఏజెన్సీ అలవెన్స్ ఇన్సూరెన్స్ వంటివి కల్పించాలని రేషన్ డీలర్స్ యూనియన్ నాయకులు కోరుతున్నారు.

# వాడపాలెంలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపిన స్థానిక ఎమ్మెల్యే బండారు









**కొత్తపేట పెన్ పవర్, జూన్ 29:**
కొత్తపేట మండలం వాడపాలెం ఐదువ వార్డు లో ఉన్న డ్రైనేజ్ సమస్యనుకు ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరిష్కార మార్గం చూపారు. వార్డుకు సంబంధించిన మెంబర్ కుడుపూడి గోవిందు ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, గ్రామ సర్పంచ్ త్సమా ఆదినారాయణ మూర్తి(బాబు) దృష్టికి అనేకచార్లు తన వార్డు సమస్యను గ్రామ ప్రజల తో కలిసి సమస్యను వారి దృష్టిలో పెట్టగా ,ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఎట్టకేలకు స్పందించి ఐదో వార్డు ప్రజల ఇబ్బందులను గుర్తించి సర్పంచ్ బాబుకు ఇచ్చిన ఆదేశాల ప్రకారం డ్రైనేజ్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించి,అతి కొద్దిరోజుల్లోనే డ్రైనేజీ నిర్మాణం చేసి ప్రజల సమస్యకు పరిష్కార మార్గం చూపినారు. ఐదో వార్డు ప్రజల విన్నపాన్ని అర్థం చేసుకుని డ్రైనేజ్ నిర్మించిన స్థానిక ఎమ్మెల్యేకు, త్సమా బాబుకు ఐదో వార్డు మెంబర్ కుడుపూడి గోవిందరావు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## గండి పోచమ్మ తల్లి ఆలయానికి

# పోటెత్తిన భక్తులు..

### పండుగ వాతావరణాన్ని తలపించేలా ఆలయం పరిసరాలు..



**దేవీపట్నం,పెన్ పవర్,జూన్29:**
ఆదివారం సందర్భంగా దేవీపట్నం మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.రాష్ట్రం నలుమూలల నుండే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఆలయం పరిసరాలు మారాయి.ఉదయం నుంచే భక్తుల రాక ప్రారంభమైంది. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించబడ్డాయి.భక్తులు తల్లికి మొక్కులు తీర్చుకుంటూ, కొబ్బరికాయలు కొట్టారు.కొందరు నదిలో స్నానాలు చేసి,తల్లి దర్శనానికి బారులు తీరారు.గ్రామీణ ప్రాంతాల నుండి క్యాబ్‌లు,ఆటోలు,ట్రాక్టర్లపై గుంపులుగా భక్తులు వచ్చిన దృశ్యాలు దర్శనమిచ్చాయి.ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు.



పోలీసులు, నియంత్రణకు చర్యలు చేపట్టారు.భక్తుల రద్దీ నేపథ్యంలో ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆలయ పూజారులు మాట్లాడుతూ...తల్లిని ఒకసారి దర్శిస్తే కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం. ప్రతి ఆదివారం లక్షలాది మంది తరలివస్తారు అని తెలిపారు.అత్యంత ప్రాచీనమైన ఈ గండి పోచమ్మ తల్లి ఆలయం ఏటా వేలాది మంది భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోంది.

# వైసిపి అరాచక రాజకీయాలు ప్రజాక్షేత్రంలో ఎండగట్టండి : టిడిపి



**గాజువాక పెన్ పవర్ జూన్ 29:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా రంజకమైన పరిపాలన చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి ఓదార్పు పేరుతో శవ రాజకీయాలకు పాల్పడుతున్నారని. ప్రతిపక్షాలు చేస్తున్న చౌకబారూ రాజకీయాలు ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు . గాజువాక పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించి పెట్టుబడి పెట్టాలని చూస్తున్న పారిశ్రామికవేత్తల్ని భయాందోళన చేయాలని జగన్మోహన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారు అని అన్నారు. వైసిపి నాయకులు ఎన్ని డ్రామాలు అడిగినా రాష్ట్రంలో బ్రతికి బట్ట కట్టలేరన్నారు. ఏడాది పాలల్లో అభివృద్ధి మరియు సంక్షేమం చేపట్టి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి దక్కుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి పెద్దాడ సోమినాయుడు. జిల్లా బీసీ సెల్ కార్యదర్శి శ్రీ ముసిరి.శ్రీనివాస్ రావు. దొమ్మేటి పెరిమాలు..కడవల రమణ, పెదపూడి అప్పలస్వామి, యల్లంకి రమణ, కదిరిపోల్ రాజు. దుమ్మిడి సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి

- వైసిపి మండల అధ్యక్షులు, నియోజకవర్గ పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు :బిడిజన అప్పారావు



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 29:** ఈనెల 30 సోమవారం పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వనున్నామని వైసిపి మండల అధ్యక్షులు, పాడేరు నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగ జిల్లా అధ్యక్షులు బిడిజన అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... 7 డిమాండ్లతో కూడినటువంటి సమస్యలపై విచారణ జరిపించాలని కోరుతూ వినతి పత్రం జిల్లా కలెక్టర్ కు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... ఏడు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఆ కరపత్రంలో ఇలా పేర్కొన్నారు రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకాల్లో జరుగుతున్న అవినీతి పై కేంద్రం, ప్రభుత్వం, విచారణ చేయించాలి, ఎన్ ఆర్ ఈజీ ఎస్ చట్టం మేరకు ఉపాధి హామీ పనులు గ్రామ పంచాయతీల పంచాయతీల్లో ద్వారానే జరిపించాలి, కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలి. సర్పంచులకు తల్లికి వందనం పథకాన్ని తక్షణమే వర్తింప చేయాలి. కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు కమిషన్ విడుదల చేసిన నిధులు1.150 కోట్లు స్థానిక సంస్థల తక్షణమే జమ చేయాలి, ఈ బిల్లుల చెల్లింపుల్లో రాజకీయ జోక్యం నివారించాలి, రాజ్యాంగం లోని ఆర్టికల్ 73,74 సవరణ మేరకు సర్పంచులకు ఉన్న అధికారాలు అమలు చెయ్యాలి. జీవో ఎం ఎస్ నెంబర్11 ను రద్దు పరిచి గాలిలో ఉన్న 1.350 పంచాయితీల్లో సెక్రెటరీలకు పోస్టింగులు ఇచ్చి పది నెలలు పెండింగ్ ఉన్న జీతాలను విడుదల చేయాలి. కూటమి ప్రభుత్వం హామీ మేరకు గ్రామాల్లో వసూలు చేస్తున్న ఇంటి పన్నులను సంస్థల ఖాతాల్లో జమ చేయాలి. సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీ,లను గౌరవ వేతనాలను వెంటనే పెంచాలి, ప్రస్తుతం అమల్లో ఉన్న గౌరవ వేతనాలను సకాలంలో చెల్లించాలి. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ అచ్యుత్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సర్పి కృష్ణ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రేగేటి ముసలి నాయుడు, వైసిపి నాయకులు ఉల్లి రామ్మూర్తి, సర్పి కిరణ్, కాకరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ ఇప్పించండి మహాప్రభో

- గత పదేళ్ల నుండి పెన్షన్ నోచుకోని గిరిజనుడు.



**డుంబ్రిగుడ. పెన్ పవర్, జూన్ 28:** అల్లూరి జిల్లా డుంబ్రిగుడ మండలం తూటంగి పంచాయతీ గేదలబంద గ్రామానికి చెందిన పాంగి జిన్ను పక్ష వాతానికి గురై రెండు కాళ్ళు, ఒక చేయి పని చేయక పోవడంతో గత పదేళ్లుగా వీల్ చైర్ కే పరిమితమై అనేక ఇబ్బందులు పడుతున్నాడని విషయం తెలుసుకొని ఆ గ్రామానికి వెళ్లి వివరాలు తెలుసుకోవడం జరిగిందని వికలాంగుల పెన్షన్ కోసం అధికారులకు తెలిపిన ఎవరూ పట్టించుకోలేదని తాను నిరుపేద కుటుంబానికి చెందిన వాడానని తెలుపగ ఈ విషయాన్ని ఎంపిడిఓని అడుగగా తన దృష్టికి రాలేదని అన్నారని భారతీయ హ్యూమన్ రైట్స్ జిల్లా కో -ఆర్డినేటర్ పి. విలియంకేరి తెలిపారు. అనంతరం పై వివరాలు అరకు ఎమ్మెల్యే, స్థానిక మండల అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, వికలాంగుడికి వైద్యాధికారులు ఇచ్చిన మెడికల్ బోర్డు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుతో పాటు లిఖిత పూర్వకంగా దరఖాస్తు ఇవ్వడం జరిగిందని దీనిపై ఎంపిడిఓ స్పందించి మంజూరు చేస్తామని అన్నారు. అలాగే ఒక వీల్ చైర్ ఇవ్వాలని కోరడం జరిగిందని బిహెచ్ఆర్సి జిల్లా కో - ఆర్డినేటర్ విలియంకేరి తెలిపారు.

# ముంచంగిపుట్టు మండల సంస్థాగత టీడీపి ఎన్నికల అబ్జర్వర్‌గా వాడేలు పాండురాజు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 29:** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల క్రమంలో అరుకు నియోజకవర్గం ముంచంగిపుటు మండలానికి అబ్జర్వర్‌గా గూడెం కొత్త వీధి మండల క్లస్టర్ ఇంచార్జ్ వాడేలు పాండురాజును పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ,"నాపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, సంస్థాగత ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించి, పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తాను," అని అన్నారు. పార్టీ అభివృద్ధికి శ్రమించే కార్యకర్తలకు ఎప్పుడూ తగిన గుర్తింపు లభిస్తుందని, అలాంటి కార్యకర్తల పోషణకు తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని పాండురాజు స్పష్టం చేశారు. ఇంతటి అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, మాజీ ఎమ్మెల్యే మరియు అరుకు నియోజకవర్గ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరికు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషిచేసే కార్యకర్తలకు ఇది మంచి ప్రోత్సాహమని ఆయన అన్నారు.

# 75 వ వార్డు వైసిపి నూతన అధ్యక్షుడుకి ఘన సన్మానం



**గాజువాక :పెన్ పవర్,జూన్ 29:** పెదగంట్యాడ 75 వ వార్డు గొందేసి శ్రీనివాస్ రెడ్డి నివాసం వద్ద రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మరి గాజువాక నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మార్పుడిపరదేశి గారి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 75 వ వార్డు అధ్యక్షులుగా నూతనగా నియమితులైన గొందేసి శ్రీనివాస్ రెడ్డి సాల్వతో సత్కరించి ఘనంగా అభినందనలు తెలియజేయడం జరిగింది శ్రీనివాస రెడ్డి ప్రభుత్వ అధికారులు ఉండేటప్పుడు కూడా వార్డ్ అధ్యక్షుడిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు వార్డులో చేపట్టడం జరిగింది ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలన్నీ కూడా ప్రజల కంటే విధంగా కృషి చేశారు అలాగే ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రభుత్వం చేసే అవనీతి
అక్రమాలను ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా ప్రజలు మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రజల అరికట్టాలని అన్నారు శ్రీనివాస్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు చేయాలని వార్డు అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి వార్డు అధ్యక్షతగా నియమించినందుకు వార్డ్ లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అందర్నీ కలుపుకొని పార్టీ బలోపేతం చేస్తానని వార్డ్ అధ్యక్షుడు బుజ్జి గారు అన్నారు
ఈ కార్యక్రమంలో మార్పుడి పరదేశి, కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్, వంగలపూడి శ్రీను, పెద్దోడు కనకరాజు , పెట్టా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్మశానం కబ్జా చేసిన ఎమ్ వి వి అండ్ ఎంకే పార్క్ అధినేత పై చర్యలు తీసుకోవాలి



- మంత్రికి వినతి పత్రం అందజేత

**గాజువాక: పెన్ పవర్,జూన్ 29:** విజయవాడ లో మంత్రి పొంగునూరు నారాయణను కలిసి పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న భూ కబ్జా లపై ఉక్కు పాదం వేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం వినతి పత్రం అందజేశారు.

ఎమ్ వి వి అండ్ ఎంకే పార్క్ అధినేత మాజీ ఎంపీ ఎంవివి సత్యనారాయణ తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి 86 మరియు 87 వ వార్డ్ లో ఉన్న స్మశాన వాటికను కబ్జా చేసి సుమారు 30 అడుగుల వేడెల్పు, 600 మీటర్ల పొడవు అక్రమించారని, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం విజయవాడ లో మంత్రి పొంగునూరు నారాయణ కు వినతి పత్రం అందజేశారు.

. ఈ సందర్భంగా ఎంవివి ఎండ్ ఎంకే పార్క్ నిర్మాణంలో అవకతవకులు ఉన్నాయని గత ప్రభుత్వ హయాంలో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని, ఇప్పుడు ఉన్న టిడిపి ప్రభుత్వ హయాంలో కబ్జాదారులపై
చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడే విధంగా కృషి చేయాలని కోరారు.

# గాజువాక నియోజకవర్గం 86వ వార్డులో వైసీపీ అవుట్



**గాజువాక:పెన్ పవర్, జూన్ 29:** ఉత్తరాంధ్రలో వైస్సార్సీపీ పార్టీ కోసం మొదటి నుండి శ్రమించిన కమ్మ సామజిక వర్గంకి చెందిన దామ సుబ్బారావు రాజకీయ ప్రయాణం ఎటువైపు అని చర్చ వాడిగా వేడిగా సాగుతోంది
ఉత్తరాంధ్ర వైసీపీలో మరో ఎదురుదెబ్బ తగిలింది. ఏడాదిగా 86వ వార్డు వైసీపీ అధ్యక్షుడు దామ సుబ్బారావు తీవ్ర మనస్థాపన చెంది వైసీపీ కార్యక్రమాలకు దూరంగా వుంటున్నానని 86 వ వార్డు లో జరిగిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన తెలిపారు. వైసీపీ ఆవిర్భవ దినోత్సవ నుండి వైసిపి చేపట్టే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని కార్యక్రమాలను ప్రజలోకి తీసుకోని వెళ్లి విజయవంతంగా నడిపించానని, కానీ పార్టీ అధిష్టానం తనని రోడ్డుపై విడిచిపెట్టిందని కార్యకర్తల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ సీఈసి సభ్యునిగా , జిల్లా ఉపాధ్యక్షుడుగా ,రాష్ట్ర అదనపు కార్యదర్శి లాంటి పదవి భాద్యత నిర్వహించనాన్ని అన్నారు. కానీ వైసీపీ అధిష్టానం తనకు కనీసం గుర్తింపు ఇవ్వలేదు అని వైసీపీ అభివృద్ధికి 86వ వార్డులోనే కాకుండ ఉత్తరాంధ్రలో వైసీపీ బలోపేతానికి కృషి చేశాన్ని, తనకు ఉన్నా వ్యాపారాలను పక్కన పెట్టి వైసీపీ బలోపేతనికి, ఆర్థికంగా, అనుచరులు, అభిమానులతో విశేషంగా కృషి చేశానాన్ని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో టీడీపీ కార్పొరేటర్ కుమారుడికి కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పదవినిచ్చి తనను కించపరిచారు అని, కార్పొరేషన్ ఎన్నికలలో వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఇక్కడ టీడీపీ అభ్యర్థితో చేతులు కలిపి తన ఓటమికి కారకులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ నాయకుల నుండి ఘోర పరాభవాలు ఎదురుకున్నాని అన్నారు. ప్రస్థతం రాజకీయాలకు దూరంగా ఉంటున్నట్టు తెలిపారు. గడిచిన 15 ఏళ్లుగా 86వ వార్డులో తన వెంట నడిచిన క్యాడర్ కి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తను ఏదైనా రాజకీయ నిర్ణయం తీసుకున్నట్లయితే మళ్లీ తన అభిమానులతో చర్చించి, సంప్రదించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపతిరాజు శ్రీనివాస్ రాజు, మెడికల్ బాబు చిట్టి దేవుడు, చేగుంట శ్రీనివాస్, మాటూరి శ్రీను,వాడపల్లి రామచంద్ర రాజు,అల్లావుద్దీన్ నిర్మల శ్రీనివాస్, పట్నాయక్ తదితరులు, దామ వెంట వైసీపీతో నడిచిన కార్యకర్తలు, దామ అభిమానులు, శ్రేయభిలాషులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా బస్కి రహదారి.





- నాణ్యత ప్రమాణాలు కరువైన బస్కీ తారు రోడ్డు నిర్మాణం.
- గుత్తేదారుడు ఇష్టరాజ్యం. అధికారుల పర్యవేక్షణ లోపం.
- పెసా కార్యదర్శి పొద్దు బాలదేవ్.

**అరకులోయ పెన్ పవర్ 29:** మండలం మారుమూల బస్కి రోడ్డు ప్రమాదకరంగా నిర్లక్ష్యంగా నిర్మాణం. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా గుత్తేదారు ఇష్టరాజ్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారని సంబంధిత అధికారులు పర్యవేక్షణ కొరవడిందని పేసా కార్యదర్శి బాలదేవ్ ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. తక్షణమే జిల్లా అధికారులు జోక్యం చేసుకుని నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తెలిపారు. సీసీ ర్యాంప్ వద్ద మట్టి తీసి బురద మయమైన రోడ్డును పరిశీలించారు. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ నందిగూడ జంక్షన్ నుండి బస్కి వరకు రోడ్డు తారు రోడ్డు నిర్మాణం కోసం పంచాయితీ రాజ్ ప్రాజెక్టు ఇంప్లిమెంట్ యూనిట్ నిధులు 3 కోట్ల 30 లక్షలు మంజూరు చేశారని, ప్రాజెక్టు ఇంప్లిమెంట్ యూనిట్ ద్వారా గుత్తేదారు రోడ్డు పనులు చేస్తున్నారని సీసీ ర్యాంపుల వద్ద మట్టి తీసి వదిలేశారని. వర్షాలకు కనీసం ద్విచక్ర వాహనాలు కూడా ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొందని బస్కి నుండి నందిగూడ జంక్షన్ వరకు
రోడ్డు పై తారు పూసి వదిలేశారని కొన్ని నెలల్లోనే పెచ్చులు ఊడిపోతాయని నాణ్యత లేని రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారు పై తక్షణమే జిల్లా అధికారులు స్పందించి నాణ్యమైన రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్, విజిలెన్స్ అధికారులకు పిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ప్రభుదాస్,హరి,చంటి,కొర్రా మత్యరాజు ధనేశ్వరావు పాల్గొన్నారు.

# ఎర్రవరం గ్రామంలో కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలానికి చెందిన జీకే వీధి పంచాయతీ పరిధిలోని ఎర్రవరం గ్రామంలో గత 55 ఏళ్లుగా నివసిస్తున్న గ్రామస్థులు కరెంట్ స్తంభాల కొరతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటివరకు నాలుగు సార్లు సంబంధిత ఎలక్ట్రికల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఈ మేరకు, గ్రామ ఉప సర్పంచ్ రాంబాబుకి సమాచారం అందించిన గ్రామ ప్రజలు, తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న ఉప సర్పంచ్ లైన్మెన్‌లను గ్రామానికి తీసుకువచ్చి పరిశీలనలు నిర్వహించడమైంది. పరిశీలనలో భాగంగా, గ్రామంలో కొన్నిచోట్ల విద్యుత్ తీగలు రోడ్డు మీదకు కిందకు వాలిపోయి ప్రమాదాన్ని రిపడుతున్నట్లు గుర్తించారు. దీనిపై ఎలక్ట్రికల్ సిబ్బంది వెంటనే స్పందించి సర్వీస్ చేయాలని వైస్ సర్పంచ్ అధికారులను కోరారు. గ్రామస్థులకు న్యాయం జరుగేలా చర్యలు తీసుకుంటానని అధికారులకు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు నెంబర్ నందుల రాజేశ్వరి,పేసా కమిటీ కార్యదర్శి వంతల జగన్నావుతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలు ఎందుకు ..?

మాజీ సర్పంచ్ చిన్నారావు,స్నేహితులు, సహోదరులు.



**అరకులోయ పెన్ పవర్ 29:** మండలం కేంద్రంలో పెదలబుడు మాజీ సర్పంచ్, వైయస్ఆర్సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు నిర్మిస్తున్న హొటల్ (రిసార్ట్స్) నిర్మాణం పై రోజుకు ఏదో ఒక వార్త కథనం రాస్తూనే ఉన్నారనీ, ఇలా అనేక నిత్యం ఆరోపణలు చెయ్యడం పద్ధతికాదన్నారనీ స్థానికులు వారి సహోదరులు ఆదివారం ఒక పత్రిక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రిసార్ట్స్ నిర్మాణం జరుగుతున్న భూమికి సంబంధించిన అన్ని రకాల అనుమతులు ఉన్నాయని. ఇదివరకే ఆయన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారనీ. తన అనుమతులు కూడా తెలియజేసి ఉన్నారనీ వారు తెలిపారు. గిరిజనేతరులు గిరిజన ప్రాంతంలో వచ్చి నిర్మాణం చేపట్టిన కనీసం అడగని కొంతమంది పాత్రికేయులు, గిరిజనుడుగా చిన్నారావు రిసార్ట్స్ అనుమతులతో కట్టుకుంటుంటే ఎందుకు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారో అర్థం కావడం లేదు. అనుమతులు లేకపోతే సంబంధిత అధికారులు నిర్మాణాన్ని అడ్డుకొంటారని, అనుమతులు ఉన్నందునే ఎటువంటి చర్యలు చేపట్టలేదనీ. కేవలం ఆయనను మానసికంగా హింసించడమే లక్ష్యంగా, రాజకీయంగా ఎదుగుదలను అడ్డుకునే ప్రయత్నమేనని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని వారు విచారం వ్యక్తం చేశారు. గిరిజనులు ఎవరైనా అటువంటి నిర్మాణాలు చేపడితేనే గిరిజన యువతకు ఉపాధి కలుగుతుందని భావిస్తున్నానీ, గిరిజన నిరుద్యోగులు జీవనోపాధి కోసం పట్టణ ప్రాంతాలకు వలసపోయే పరిస్థితులు ఏర్పడడమే కాకుండా, నిరుద్యోగులుగా కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్నారనీ. గిరిజన ప్రాంతంలో గిరిజనులు నిర్మించే లాడ్జిలు రిసార్ట్స్ ను గిరిజనులుగా ప్రోత్సహించాలనీ, వారిని అడ్డుకొని మానసికంగా బాధపెట్టడం ఎంతవరకు సమంజసం..? అని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గొల్లోరి ప్రసాద్ (సుంకరమెట్ట), పొట్టంగి రాంప్రసాద్ (సొవ్వ), గుడివాడ ప్రకాష్ (చొంపి), వార్డు సభ్యుడు (కొత్తబల్లుగుడ),ధర్మనాయుడుడిసిఎమ్ఎస్ మెంబర్ సుబ్రయ్య (చొంపి) స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు అప్పన్న, సోములు, రమేష్, చిన్నరావు, రాజు, గురుమూర్తి, సురేష్, అర్జున్

# ఇఓ వేంద్ర త్రినాధరావు. దంపతులు ఆధ్వర్యంలో..





శ్రీ వైకుంఠవాసునికి వరద పాయసం పోసిన దేవస్థానం పండితులు

**సింహాచలం, పెన్ పవర్, జూన్ 29 :** శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం, శ్రీస్వామివారి కొండపైన ఉత్తరాన ఉన్న పర్వత శిఖరాన వెలసిన శ్రీవైకుంఠవాసుల మెట్ట మీద గల శ్రీ వైకుంఠ వాసునికి దేశంలో సంవృద్ధిగా వర్షాలు పడాలని, తద్వారా పంటల పండి, చెరువులు, బావులు నిండి, పుష్కలముగా భూగర్భ, జలలుతో దేశం సస్యశ్యామలంగా ఉండాలని, శ్రీ సింహాచలం కొండపైన వైకుంఠ నారాయణునకు వరద పాయసం పోయడం అనదిగా వస్తుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వేంద్ర త్రినాధరావు తెలిపారు. ఇందులో భాగంగా నేడు సాంప్రదాయము ప్రకారము ఆలయ స్థానాచార్యులు డా. టి పి రాజగోపాల్ వారి ఆధ్వర్యంలో ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు సీతారామచార్యులు అర్చక స్వాములు ఉదయం 8.00ల నుండి విశ్వక్షేన పూజ, పుణ్యాహవాచనము, పంచకలస స్నపన పూర్వక అభిషేకము, విరాటపర్వం పారాయణం వరుణ మంత్రజపము, అనంతరము పాయస నివేదన తదుపరి వరదపాయసం వైకుంఠవాసుని వద్ద గల బండ పై పోయుట అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి వారి దంపతులు సహాయకార్య నిర్వహణ అధికారి ఆనంద్ కుమార్ శ్రీనివాసరావు పర్యవేక్షణ అధికారి రమణ ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# ఏడాది పాలనలో మోసాలపై బుద్ధి చెప్పేందుకు జనం సిద్ధం

- 'తొలి అడుగు-ఇంటింటికీ తెలుగుదేశం'పై మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఫైర్
- తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే, వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు
- హామీల అమలులో ప్రజలకు మిగిలింది వెన్నుపోటు
- అవినీతితో జేబులు నింపుకుంటున్న కూటమి నేతలు
- ప్రజల గోడును గాలికి వదిలేసిన సీఎం చంద్రబాబు
- టీడీపీ నేతలకు చెప్పులు, చీపుర్లతో స్వాగతం లభిస్తుంది
- మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు ఆగ్రహం

**తాడేపల్లి: పెన్ పవర్ జూన్ 29:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో చేసిన మోసాలపై 'తొలి అడుగు–ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం కోసం వచ్చే టీడీపీ నేతలుకు తగిన విధంగా బుద్ది చెప్పేందుకు జనం సిద్ధంగా ఉన్నారని వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు స్పష్టం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీలను ఇచ్చి, ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు వాటిని అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ప్రజల ముందుకు వెళుతున్నారని మండిపడ్డారు. ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయలేని అసమర్థ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది, ఇంటింటికీ వెళ్ళే టీడీపీ నేతలకు చెప్పులు, చీపుర్లతో స్వాగతం పలుకుతారని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే...

అబద్ధాలకు నిలువెత్తు సాక్ష్యం చంద్రబాబు. 40 ఏళ్ల రాజకీయ జీవితాన్ని అబద్ధాలతో, ఎల్లో మీడియా బలంతోనే నడిపించాడు. మోసపూరిత రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు. నందమూరి వారసులందర్నీ తొక్కేసి పార్టీని కబ్జా చేసిన మోసగాడు. ప్రజలను మాయమాటలతో మోసం చేయడంలో పీహెచ్‌డీ చేసిన వ్యక్తి ఆయన. నాడు వైయస్ జగన్ సీఎంగా వైయస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలందర్నీ గడపగడపకు పంపించడం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామా లేదా అని ఇంటింటికీ వెళ్లి అడిగిన ఘనత మాది. ఇంటింటికీ అందించిన లబ్ధితో కూడిన పేపర్‌ను వారికి అందజేసి వివరించడం జరిగింది. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మీద ప్రజలు ఎంతో సంతృప్తిని వెలిబుచ్చారు. కూటమి ఏడాది పాలన పూర్తయిన సందర్బంగా 'తొలి అడుగు–ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమానికి సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని చిత్తశుద్ధితో అమలు చేసింది లేదు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఏం చెప్పుకుంటారు? 94 శాతం స్ట్రైక్ రేట్ ఇచ్చారని చెప్పుకుంటూ 99 శాతం ప్రజలను వంచన చేశారు. కూటమి పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ఏడాది పాలన పూర్తయిన తర్వాత కూడా ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇంటింటికీ వచ్చే మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులను మహిళలు చెప్పులు, చీపుర్లతో తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.

**సాక్షి మీడియాతోనే ప్రజల్లోకి వాస్తవాలు**

2014–19 మధ్య మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ హామీని పూర్తిగా అమలు చేయకపోగా టీడీపీ వెబ్‌సైట్ నుంచి ఏకంగా మేనిఫెస్టోనే మాయం చేసేశారు. విభజన హామీలు నెరవేర్చలేదు. 2018 నాటికి పోలవరం పూర్తి చేస్తామని చెప్పి దగా చేశారు. ప్రత్యేక హెూదా పేరెత్తితో కేసులు పెట్టి వేధించారు. అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో ప్రజలను భ్రమల్లో ముంచారు. ఆ ఐదేళ్లు బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కలిసి ఎలాగైతే ప్రజలను మోసం చేశారో ఇప్పుడు కూడా అదే పాలనను పునరావృతం చేస్తున్నారు. రైతుల ఆత్మహత్యల్లో, మహిళల మీద అత్యాచారాల్లో దేశంలోనే ఏపీని మొదటిస్థానంలో నిలబెట్టిన ఘనత చంద్రబాబుది. ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకుని స్వేచ్ఛగా అబద్ధాలను ప్రచారం చేసుకున్నారు. సాక్షి మీడియాతో ద్వారా ప్రజల్లోకి ఎప్పటికప్పుడు నిజాలు తెలుస్తుండటంతో ఈ ప్రభుత్వం ఓర్వలేకపోతోంది. సాక్షి మీడియా, సోషల్ మీడియా లేకపోతే కూటమి నాయకుల అరాచకాలు, వాస్తవాలు ప్రజలకు తెలిసేవే కావు.

**ఆ కేసులన్నీ ఏమయ్యాయి?**

ప్రభుత్వ వైఫల్యాలపై మాజీ సీఎం వైయస్ జగన్ ప్రెస్‌మీట్ పెట్టి ఆధారాలతో సహా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే, వాటికి సమాధానం చెప్పుకోలేక ఈ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్‌ను నమ్ముకుంటోంది. వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు బనాయించి వేధించడం ద్వారా ప్రశ్నించే గొంతును నొక్కాలని చూస్తోంది. సమయం సందర్భం లేకుండా వివేకానందరెడ్డి మర్డర్, కోడి కత్తి కేసులు అంటూ అవహేళనగా మాట్లాడుతున్నారు. వివేకా హత్య కేసులో సునీతకి చంద్రబాబు ఏం న్యాయం చేశాడు? ప్రతిపక్ష నేత వైయస్ జగన్ మీద కోడి కత్తి దాడి చంద్రబాబు హయాంలోనే జరిగింది. ఇప్పుడు కూడా చంద్రబాబు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తయింది. ఈ కేసులో ఆయన ఏం తేల్చారో ప్రజలకు సమాధానం చెప్పాలి కదా. వైయస్ జగన్ సీఎంగా ఉండగా ఆయన మీద జరిగిన రాళ్ల దాడి వాస్తవం కాదా? నిందితుల మీద ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన విషయం చంద్రబాబుకి తెలియదా? ఆ కేసును దర్యాప్తు చేయించి నిందితులెవరో చంద్రబాబే ప్రజలకు చెప్పొచ్చు కదా. వైయస్ జగన్ సత్తెనపల్లి పర్యటనలో సఫారీ వాహనం ఢీకొని సింగయ్య అనే వ్యక్తి మరణించాడని ఎస్పీ స్వయంగా ప్రకటించారు. దాన్ని ఎలాగైనా ప్రతిపక్ష నేతకు అంటగట్టాలనే కుట్రతో ఏఐ టెక్నాలజీతో వీడియో తయారు చేసి బురదజల్లడం వాస్తవం కాదా? సింగయ్య మరణానికి ముమ్మాటికీ కారణం చంద్రబాబే. వైయస్ జగన్ పర్యటనకు పోలీసులు సరైన భద్రత కల్పించి ఉంటే ఈ ప్రమాదం జరిగేదే కాదు. వైయస్ జగన్ పర్యటనలకు వస్తున్న జనాన్ని చూసి చంద్రబాబుకి భయం పట్టుకుంది. పాస్టర్ ప్రవీణ్ మరణం హత్య లేక ప్రమాదమా అనే అనుమానాలు ఇప్పటికే ప్రజల్లో అలాగే ఉన్నాయి. డైవర్షన్ పాలిటిక్స్ కోసం చంద్రబాబు సృష్టించిన తిరుపతి లడ్డూ వివాదం ఆయన కుటుంబాన్ని వదలదు. రాష్ట్రంలో శాంతి భద్రతలు గాడితప్పాయి. వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం మీద దాడులు చేయిస్తున్నారు.

**దారుణాలకు మూల్యం చెల్లించక తప్పదు**

వైయస్ జగన్ సీఎంగా అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలన్నీ ఏడాదిలోనే నిర్వీర్యం చేశారు. విద్య, వైద్య రంగాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. బకాయిలు చెల్లించకపోవడంతో ఆరోగ్యశ్రీ పథకం అమలు కావడం లేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించకుండా పేద విద్యార్థులను చదువులకు దూరమయ్యేలా చేస్తున్నారు. 'తొలి అడుగు–ఇంటింటికీ తెలుగుదేశం' పేరుతో ఇంటింటికీ వెళితే వీటన్నింటికీ సమాధానం చెప్పడానికి టీడీపీ నాయకులు సిద్ధంగా ఉండాలి. కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ప్రాణాలే తీసినా మా పోరాటం ఆపేది లేదు. ఈ మోసకారి ప్రభుత్వాన్ని గద్దె దింపేదాకా విశ్రమించేది లేదు. వైయస్ జగన్ ని సీఎం కాకుండా ఈ అక్రమ కేసులు, పోలీసు లాఠీలు ఆపలేవు. వైయస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక చేసిన దారుణాలన్నింటికీ మూల్యం చెల్లించుకోక తప్పదని గ్రహించాలి.

# తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అరెస్ట్

**అనంతపురం: పెన్ పవర్ జూన్ 29:** కూటమి ప్రభుత్వంలో వైయస్ఆర్‌సీపీ నేతలపై కక్ష సాధింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పలువురు నేతలపై అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయిస్తున్న తరుణంలో.. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై కుట్రకు దిగింది. బలవంతంగా అరెస్ట్ చేయించింది.

ఏడాది తర్వాత పెద్దారెడ్డి తాడిపత్రిలోని తన నివాసానికి వెళ్లారు. అయితే, పెద్దారెడ్డి రాకపై సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం ఉదయం తాడిపత్రిలోని తన నివాసంలో బలవంతంగా అరెస్ట్ చేశారు. తాడిపత్రిలో ఉండరాదంటూ ఆంక్షలు విధించారు. అనంతరం, రహస్య ప్రాంతానికి తరలించగా.. ఇప్పటికే పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లొచ్చన్న హైకోర్టు అనుమతిచ్చిన విషయాన్ని పోలీసులకు పెద్దారెడ్డి గుర్తు చేశారు. దీంతో చేసేది లేక పెద్దారెడ్డిని అనంతపురం తరలించారు.

**నా ఇంటికి నేను వెళితే పోలీసులకు ఇబ్బంది ఏంటి?**

అనంతపురం రాంనగర్‌లో తన నివాసంలో పెద్దారెడ్డిని వదిలి పెట్టారు. ఈ ఘటనలో పోలీసుల తీరుపై కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తొత్తులుగా వ్యవహరిస్తున్నారు. నేను తాడిపత్రి వెళ్లొచ్చని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. నా ఇంటికి నేను వెళితే పోలీసులకు ఇబ్బంది ఏంటి?. పోలీసులకు జేసీ ప్రభాకర్ రెడ్డి అనుమతి కావాలా?. తాడిపత్రి నియోజకవర్గంలో జేసీ ప్రభాకర్ రెడ్డి గూండాగిరిని ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కొంటా. జేసీ ప్రభాకర్ రెడ్డి దౌర్జన్యాలను పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు గుప్పించారు. మరోవైపు పెద్దారెడ్డిపై దాడి చేసేందుకు జేసీ వర్గీయులు సమాయత్తం కావడంతో తాడిపత్రిలో ఉద్రికత్తత నెలకొంది.

అంతకుముందు, పెద్దారెడ్డి ఇంటిని కూల్చివేతకు కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడింది. టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదుతో కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటిని కూల్చివేసేలా మునిసిపల్ అధికారులు కొలతలు తీసుకున్నారు.

మున్సిపల్ అధికారులు తన ఇంటి కొలతలు తీసుకున్నారనే సమాచారంతో పెద్దారెడ్డి తాడిపత్రిలోని తన ఇంటికి వచ్చారు. అదే సమయంలో పెద్దారెడ్డిపై దాడులు చేసేందుకు టీడీపీ నేతలు సిద్ధమయ్యారు.

కాగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డిని అడుగు పెట్ట నివ్వడం లేదు. అడుగడుగునా కూటమి నేతలు అడ్డు తగులుతున్నారు. ఈ క్రమంలో తాడిపత్రి వెళ్లేందుకు పెద్దారెడ్డి హైకోర్టులో అనుమతి తీసుకున్నారు. అయినప్పటికీ కూటమి నేతలు పదేపదే బెదిరింపులు, దాడులతో కక్ష సాధింపు చర్యలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దీంతో పెద్దారెడ్డి మరోమారు హైకోర్టులో కోర్టు ధిక్కార పిటీషన్ దాఖలు చేశారు.

# 'తాడిపత్రిలో ఆటవిక రాజ్యం'

**పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గం**
**వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం: పెన్ పవర్ జూన్ 29:** తాడిపత్రిలో ఆటవిక రాజ్యం నడుస్తోందని వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రి వెళ్లిన పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల వైఖరి మారకపోతే ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని హెచ్చరించారు.

వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. పెద్దారెడ్డికి తగిన భద్రత కల్పించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలు వచ్చి రెండు మాసాలైనా పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. ఈరోజు ఉదయం తాడిపత్రి వెళ్లిన పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గం. పోలీసులు రాజ్యాంగ బద్దంగా వ్యవహరించటం లేదు.

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లొద్దని ఏవైనా ఆదేశాలు ఉన్నాయా?. మాజీ ఎమ్మెల్యేని తాడిపత్రిలోకి అనుమతించకపోవడం ఏం న్యాయం?. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం దుర్మార్గం. పోలీసుల వైఖరి మారకపోతే ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం' అని హెచ్చరించారు.

## ఆషాడం మాసం అమ్మవారికి సారే:సమర్పించిన

# మూడెడ్ల రమ రమేష్ దంపతులు

భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సారె ఊరేగింపు తరలివచ్చిన ప్రజలు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 29:** ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి సారె సమర్పించిన ప్రజలు.తూర్పు నియోజకవర్గం 12వ వార్డు రాజీవ్ నగర్ లో ప్రతిఏటా మూడెడ్ల రమా రమేష్ దంపతుల ఆధ్వర్యం లోఆషాడ మాసంలో అమ్మవారికిసారేసమర్పించడం అలవాయితీగా వస్తుంది. దానిలో భాగంగానే ఆదివారం ఆరిలోవ కాలనీ లక్ష్మీ నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ సిద్ధి వినాయక దుర్గాదేవి అభయ అంజనేయస్వామి ఆలయం వద్దకు రాజీవ్ నగర్,కనకదుర్గ నగర్ ప్రజాశాంతి నగర్ ప్రజలు సమీప ప్రాంతాల మీదుగా అమ్మవారికి సారెను ఊరేగింపుతో తరలివచ్చిన భక్తులు అమ్మవారికి సారె ను సమర్పించారు అనంతరం గోత్రనామాలతో పూజలు, కలశాలతో అమ్మవారికి అభిషేకం చేసారు అనంతరం భక్తులు తీసుకుని వచ్చిన సారె ను పూజ అనంతరం సమీప ప్రాంత ప్రజల ఇంటికి వెళ్లి ప్రసాదాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమం లో ఆలయ అర్చకులు ప్రకాష్. లక్ష్మీ నగర్ గ్రామ అధ్యక్షులు ఆలయ కమిటీ బేతా దుర్గారావు ధనరాజు తులసి దేవుడు. తదితరులు పాల్గొన్నారు

# గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

- రహదారి నిర్మాణానికి 11లక్షల రూపాయల నిధులు కేటాయించిన ప్రభుత్వం.
- ఏనుగూరాయి పంచాయితి సర్పంచ్ శిరగం నరసింగరావు.
- సుజనకోట సెగ్మెంట్ ఎంపిటిసి సుబ్బలక్ష్మి, వైసిపి నేత సురేష్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్29.** మండలంలో గల జర్రెల పంచాయతీ, బొడ్డగొంది గ్రామం నుండి ఏనుగురాయి పంచాయతీ కీమ్మలమామిడి గ్రామం వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి ఏనుగురాయి సర్పంచ్ శిరగం నరసింగరావు, సుజనకోట సెగ్మెంట్ ఎంపిటిసి సుబ్బలక్ష్మి, వైసిపి నేత సురేష్ లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు1.5 కిలోమీటర్లు గ్రావెల్ రోడ్డు నిర్మాణానికి 11లక్షల నిధులు ప్రభుత్వం కేటాయించిందన్నారు. రహదారిలేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడేవారన్నారు. గ్రామంలో ప్రభుత్వం నుంచి ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. పిల్లలు బడికి వెళ్ళడానికి రహదారి లేక చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఉందనీ, రోడ్డు శంకుస్థాపన చేయడం వల్ల ఆ గ్రామస్తులు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. రహదారి నిర్మాణానికి చొరవ చూపిన ప్రజాప్రతినిధులకు 1గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాందాస్, కామేష్ ,త్రినాథ్, జానకమ్మ, నీలాంబరం, శేఖర్,శ్యామ్, గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# టార్పాలినులు పంపిణి

ఎఫ్ పీ ఓ డైరెక్టర్ ఇంద్ర రాణి.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 29 :-** లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ద్వారా అందజేసిన టార్పాలిన్ లను సద్వినియోగం చేసుకోవాలని ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల ఎఫ్ పి ఓ డైరెక్టర్ కూడా ఇంద్ర రాణి అన్నారు. ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్ద వారి సహకారంతో అందచేసిన టార్పాలిన్ లను సొసైటీలో సభ్యులు గా ఉన్న ఎస్. సి రైతు సభ్యులకు బోర్డు సభ్యుల సమక్షంలో ఆదివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల సంఘంలో సభ్యులుగా ఉన్నటువంటి ఎస్ సీ రైతులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లో చేరుట వలన నాబార్డ్ మరియు భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్ద వంటి సంస్దల ద్వారా అందించు పథకాలు వినియోగించు కోవచ్చని సూచించారు. అదే క్రమంలో రైతులు పండిచిన పంటలను నేరుగా అమ్మకుండా విలువు జోడింపు చేసి అమ్మకాలు చేయడం ద్వారా గిట్టుబాటు ధర పొందవచ్చన్నారు ఈ ఫుడ్ ప్రాసెసింగ్ కు సంబంధించి ఆసక్తి గల రైతులు సంఘంలో సభ్యులు గా చేరితే ప్రయోజనాలు పొందవచ్చని చెప్పారు. చిరుధాన్య విత్తనాలైన కొర్రలు, చోళు ్ళ,సామెలు, జొన్నలు కూడా అందుబాటులో వున్నాయని, కావలసిన రైతు ఉచితం పొందాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు

# అమ్మవారికి రెండో బోనం.. గోల్కొండకు పోటెత్తిన భక్తులు




హైదరాబాద్ పెన్ పవర్: చారిత్రాత్మక గోల్కొండ కోటలో ఈ నెల 26వ తేదీ నుంచి ఆషాడ బోనాల ఉత్స వాలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా రెండో పూజ ఆదివారం కావడంతో గోల్కొండ కోటకు భక్తుల తాకిడి పెరిగింది. దీంతో తెల్లవారుజామునుంచే భక్తులు గోల్కొండకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఈ సందర్భంగా గోల్కొండ కోట పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

దీంతో గోల్కొండ పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. గొల్కొండ కోటలోని జగదాంబిక అమ్మవారికి ప్రతి గురు, ఆదివారాల్లో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించనున్నారు.అమ్మవార్లకు 9 పూజలతో గోల్కొండ బోనాలు జరుగుతాయి. గోల్కొండ కోటలో నెలరోజుల పాటు బోనాల ఉత్సవాలు జరగనున్నాయి.గోల్కొండ కోటాలో మొదలైన బోనాలు జులై 24న తిరిగి గోల్కొండ కోటలో వేడుకలు ముగియనున్నాయి.

# యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో పూర్ణచంద్ర నాయక్ కు రిమాండ్..



హైదరాబాద్ పెన్ పవర్: యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో నిందితుడు పూర్ణచంద్ర నాయక్ ను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న క్రమంలో శనివారం ( జూన్ 28 ) రాత్రి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడు పూర్ణచంద్ర. ఈ క్రమంలో ఆదివారం ( జూన్ 29 ) పూర్ణచంద్రను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్. అతనిపై బి.ఎన్.ఎస్ యాక్ట్ 69 , 108 యాక్ట్ తో పాటు ఫోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు పోలీసులు. శనివారం రాత్రి పోలీసులు ఎదుట లొంగిపోయిన పూర్ణచంద్రను విచారణ అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి ఆదివారం కోర్టులో ప్రవేశపెట్టారు. యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో ఈ కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకు నిందితుడు పూర్ణ చంద్ర నాయక్?ను పోలీసులు రిమాండ్ కు తరలించినట్లు తెలుస్తోంది. కాగా, యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. శుక్రవారం (జూన్ 27) రాత్రి జవహర్ నగర్?లోని తన నివాసంలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. స్వేచ్ఛ మరణానికి ఆమెతో సహజీవనం చేస్తోన్న పూర్ణ చంద్ర నాయకే కారణమని స్వేచ్ఛ తల్లిదండ్రులు చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులు పూర్ణ చంద్ర నాయక్?పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలోనే స్టేషన్?లో లొంగిపోయిన అతడిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు పోలీసులు

# మాజీ సీఎంకు ఏపీ బీజేపీ పగ్గాలు.. నిజమేనా?



హైదరాబాద్ పెన్ పవర్: ఏపీలో బీజేపీ అధ్యక్ష పదవిని కొత్తవారికి అప్పగించేందుకు రంగం రెడీ అయింది. గత ఏడాది ఎన్నికలకు ముందు ఏపీ బీజేపీ సారథిగా పగ్గాలు చేపట్టిన మాజీ కేంద్ర మంత్రి, ప్రస్తుత రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి.. బీజేపీ-టీడీపీ-జనసేన కూటమి కట్టేందుకు.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బాగానే కృషి చేశారని చెప్పాలి. అయితే.. రెండేళ్లకు మాత్రమే పరిమితం అయ్యే ఈ పదవిని తాజాగా మార్పు చేయాలని బీజేపీ అధిష్టానం నిర్ణయించింది. మొత్తంగా 9 రాష్ట్రాల్లో బీజేపీ చీఫ్‌లను మార్చను న్నారు. వీరితోపాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాను కూడా మార్చేయనున్నారు.వాస్తవానికి ఈ ఏడాది జనవరితోనే ఏపీ బీజేపీ అధ్యక్షురాలు సహా.. 9 రాష్ట్రాల అధ్యక్షులను కూడా బీజేపీ మార్చాల్సి ఉంది. అయితే.. పార్లమెంటు సమావేశాలు, ఇంతలోనే పహిల్గాం ఉగ్రదాడి సహా పలు సమస్యలు రావడంతో నాయకులు ఈ విషయా న్ని పక్కన పెట్టారు. తాజాగా బీహార్ సహా వచ్చే ఏడాది పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీనికితోడు.. ఏపీలోనూ వచ్చే ఏడాది స్థానిక ఎన్నికలకుముహూర్తం పెట్టనున్నారు. ఈ క్రమంలో పార్టీ పరంగా మార్పు ఖాయమని కొన్నాళ్లుగా సూచనలు అందాయి. ఈ క్రమంలో కమల నాథులు క్యూ కట్టారు.కీలకమైన బీజేపీ ఏపీ చీఫ్ పదవిని దక్కించుకునేందుకు బీసీ, ఓసీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు లైన్‌లో ఉన్నారు. వీరిలో ప్రధానంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చిట్ట చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి పేరు జోరుగా వినిపిస్తోంది. ఆయన కాంగ్రెస్‌ను వీడిన తర్వాత.. పలు పార్టీల్లోకి వెళ్లారు. చివరకు రెండేళ్ల కిందట బీజేపీ కండువా కప్పుకొన్నారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గం నుంచి పార్లమెంటుకుపోటీ చేశారు. కూటమి ప్రభావంతో చాలా మంది అభ్యర్థులు విజయం దక్కించుకున్నా కిరణ్‌కుమార్‌రెడ్డి పరాజయం పాలయ్యారు.ఈ క్రమంలో ఆయన కొన్నాళ్లుగా తన స్థాయికి తగిన పదవి కోసం వేచి చూస్తున్నారు. తాజాగా ఏపీ బీజేపీ చీఫ్ పదవి ఖాళీ అవుతుండడంతో ఆయనను నియమిస్తారన్న చర్చ జరుగుతోంది. దీనికి మరో కారణం కూడా వినిపిస్తోంది. రెడ్డి సామాజిక వర్గాన్ని ప్రభావితం చేయడం ద్వారా వైసీపీని టార్గెట్ చేయొచ్చని .. బీజేపీ నాయకులు భావిస్తున్నారు. ఇప్పుడు రెడ్డి సామాజిక వర్గం ఎక్కువగా వైసీపీకి అనుకూలంగా ఉంది. ఈ క్రమంలో తటస్థంగా కూడా చాలా మంది ఉన్నారు. వీరిని ఆకర్షించేందుకు కిరణ్ కుమార్ రాజకీయం పనిచేస్తుందన్న చర్చ ఉంది. ఈ నేపథ్యంలోనే కిరణ్‌కుమార్‌కు ఏపీ బీజేపీపగ్గాలు అప్పగించే అవకాశం ఉందని మెజారిటీ నాయకులు భావిస్తున్నారు. వచ్చే నెల 1న సాయంత్రానికి కానీ.. దీనిపై క్లారిటీ వచ్చేఅవకాశం లేదు.

# యాదిలో.. బ్రాండ్ అనే మాటకు మారుపేరు




హైదరాబాద్ పెన్ పవర్: ఇండియాలో ఉన్న అన్ని జాతుల్లో కన్నా కూడా పార్సీలు బ్రిటిష్ పరిపాలనా కాలంలో వచ్చిన అవకాశాలను ఎక్కువగా అందిపుచ్చుకున్నారు. అందులో ఒకరు జంషెట్జీ టాటా. టాటా పరిశ్రమలు ఒక స్థాయిలో ఉన్న దశలో ఆ రంగంలోకి ప్రవేశించాడు. ఆయన ఫేమస్ ఎల్ఫిన్ స్టోక్ కాలేజీలో చదివాడు. తమ కంపెనీ ఆర్థికంగా దెబ్బ తిన్న సమయంలో ఆయన ఇంగ్లండ్‌లో ఉన్నాడు. అప్పుడే ఆయన 'సౌండ్ ఫైనా న్సింగ్' లెసన్ నేర్చుకున్నాడు. దాన్ని ఎన్నడూ మర్చిపోలేదు. తర్వాత ఎలాగోలా ఆర్థిక స్థితి లాభాల బాటలోకి వచ్చినా ఆయన ఆ అనుభవాన్ని మాత్రం మరవలేదు. అంతే గాక భారతదేశ పారిశ్రామిక విప్లవంలో ప్రముఖ పాత్ర పోషించాడు. ఆయన ఈ రంగంలోకి ప్రవేశించకముందే కాటన్ టెక్స్‌టైల్ పరిశ్రమ బలపడసాగింది. అప్పట్లో భారతదేశ పారిశ్రామిక రంగం ఎలా ఉండేదంటే.. పారిశ్రామిక వేత్త ఒక మిల్లు తెరిస్తే, అందరూ అదే పని చేసేవారు. అలాగే ఇతర ఫ్యాక్టరీలు ఏవైనా తెస్తే వెంటనే అలాంటి ఫ్యాక్టరీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చేవి. అలాంటి పరిస్థితుల్లో టాటా దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించేవాడు. అంతా నాసిరకాన్ని తయారుచేసి తృప్తి పొందితే, తాను మాత్రం సెంట్రల్ ప్రావిన్స్?లోని నాగ్?పూర్?ను కేంద్రంగా ఎన్నుకుని, పత్తి పొలాల మధ్యలో మిల్లు స్థాపించి, మార్కెట్ అవసరాలను తీర్చాడు. ఆయన స్నేహితులు వద్దని వారించినా వినలేదు. అదే ఎంప్రెస్ మిల్స్. ఆ మిల్లులు నూటికి నూరుశాతం మంచి రిజల్ట్ ఇవ్వాలని ఆకాంక్షించాడు. అంతేకాదు.. పారిశ్రామిక వేత్తలు తమ వర్కర్ల గురించి పట్టించుకోని రోజుల్లోనే తాను ఎంతో శ్రద్ధ తీసుకుని వాళ్లకు కావాల్సిన సహాయసహకారాలు అందించేవాడు. కొంతమందికి డబ్బులు సంపాదించడమే కాదు.. వాటిని ఎలా సద్వినియోగం చేయాలో కూడా తెలుసు. ఆ వరుసలో ఈయన కూడా ఉంటాడు. ఆయనకు ప్రయాణాలంటే ఇష్టం. వాటికోసం మాత్రం బాగా ఖర్చుచేసేవాడు. నగరాన్ని ప్లేగు వ్యాధి ముట్టడించినప్పుడు అనేకమంది మలబార్, కంబల్లా హిల్స్?కు వలస వెళ్లారు. క్షీణిస్తోన్న సిల్క్ పరిశ్రమలను నిలబెట్టడానికి ఆయన జపాన్ నుంచి నిపుణులను రప్పించాడు. ఎక్కడ భూమి దొరికితే అక్కడ కొన్నాడు. ట్రాంబే ఐలాండ్?ను ఆనుకుని ఉన్న భూమి కూడా కొన్నాడు. దాన్ని నందనవనంలా తీర్చిదిద్దాడు. పోర్ట్? ట్రస్ట్? దగ్గర కొత్త భూముల్లో కూడా నిర్మాణాలు చేశాడు. బొంబాయిలో ఒక్క ఫైవ్? స్టార్ హోటల్ కూడా లేదని ఒక ఫ్రెండ్? అనడంతో 'నేను కట్టిస్తా' అన్నాడు. ఆ ప్రకారమే కొన్ని లక్షలు ఖర్చుచేసి ఒక హోటల్ కట్టించాడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన జీవితంలో మరెన్నో మైలురాళ్లు ఉన్నాయి. ప్రతీది స్ఫూర్తిదాయకమైనదే.

# మారిన నక్క.. అడవిలో పులి .. తోడేలు, ఎలుగుబంటి ఏం చేశాయంటే..!



హైదరాబాద్ పెన్ పవర్: సుందరవనం అనే అడవిలో పెద్దపులి ఒకసారి జంతువులకు విందు ఏర్పాటు చేసింది. ఆ విందుకు అది మృగరాజు సింహంతో పాటు జంతువులన్నింటినీ పిలిచింది. నక్క కూడా ఆ విందుకు వెళదామని తన నేస్తమైన తోడేలుతో పాటు బయలుదేరింది.నక్కకు ఎన్నాళ్ళ నుంచో విందు భోజనం, ద్రాక్షపండ్లు తినాలని ఆశ. ఆ సమీపంలోకి వెళ్ళగానే ఘుమఘుమలాడే ఆహార పదార్థాల వాసన దాని ముక్కుపుటాలకు సోకింది. అంతేకాకుండా తనకు ఇష్టమైన ద్రాక్షపండ్లు కూడా ఉంటాయని కోతి చెప్పడంతో తన కోరిక తీరుతున్నందుకు ఎంతగానో సంతోషించింది. ఇంతలో కళ్లు తిరిగినట్లై క్రింద పడిపోయింది. వెంటనే తోడేలు గమనించి మరికొన్ని జంతువుల సాయంతో దానిని వైద్యం చేస్తున్న ఎలుగుబంటి వద్దకు తీసుకొని వెళ్ళింది. ఎలుగుబంటి దానికి వైద్యం చేసి ఆ నక్కతో "ఓ నక్కా!" నీవు ఇతరుల పట్ల అసూయ మాను. అప్పుడు నీ ఆరోగ్యం కుదుటపడుతుంది. నువ్వు ఎప్పుడూ ఇతరులకు చెడు చేయాలని చూస్తావు. అందుకే నీకు ఈ జబ్బు వచ్చింది. ఈరోజు విందు భోజనంతో పాటు నీకు ఇష్టమైన ద్రాక్షపండ్లు తినడం కూడా మానుకో!"అని చెప్పింది. ఆ మాట విని ఆ నక్క నిరాశ చెందింది. ఎలుగుబంటితో సరేనని చెప్పి విందు భోజనం చేయకుండానే, తన కోరిక తీరకుండానే ఇంటికి మరలింది.మరొక్కసారి చిరుత పులి జంతువులకు విందును ఏర్పాటు చేసింది. తోడేలుకు కూడా విందు భోజనం అంటే చాలా ఇష్టం. అది తనకు తోడుగా నక్కను తీసుకొని చిరుత పులి ఇస్తున్న విందుకు బయలుదేరింది. అక్కడ వంటకాల వాసనల ఘుమఘుమలు చూసి తోడేలు కూడా ఎంతో సంతోషించింది. కానీ అది కూడా తల తిరిగి క్రింద పడిపోయింది. అప్పుడు నక్క కొన్ని జంతువుల సహకారంతో ఎలుగుబంటి వద్దకు దానిని తీసుకొని వెళ్లింది. నక్క దానిని చూసి తనలాగే ఎలుగుబంటి దానికి కూడా భోజనంతో పాటు దానికి ఇష్టమైన ఆహారం వద్దని చెబుతుందని భావించింది.

కానీ ఎలుగుబంటి దానితో "ఓ తోడేలా! నువ్వు ఇంత నీరసంగా ఉంటే ఎలా! బాగా తిను. నీరసం వల్లనే నీకు ఇలా జరిగింది. ఈరోజు చిరుతపులి విందులో నువ్వు నీకు ఇష్టమైనవన్నీ తిను!" అని అంది. అది విని నక్క ఆశ్చర్య పోయి "అయ్యో! నేను ఒకటి అనుకుంటే మరొకటి జరిగింది. అయినా నేను ఇకనుండి ఇతరుల పైన అసూయ, ద్వేషం పెట్టుకోను. అప్పుడు నా ఆరోగ్యం కుదుటపడుతుంది. చాలా రోజులుగా నిద్ర చక్కగా లేని నాకు మంచి నిద్ర కూడా పడుతుంది. అప్పుడు ఈ తోడేలు వలెనే ఎలుగుబంటి నాకు అన్నీ తినమని చెప్తుంది" అని ఆనాటినుండి అది ఇతర జంతువులకు సాయం చేయడం ప్రారంభించింది. అప్పటినుండి దాని ఆరోగ్యం కుదుటపడింది.-

# ఎన్నికల సంఘం సంచలనం.. మీ మొబైల్‌లోనే మీ ఓటు..!




హైదరాబాద్ పెన్ పవర్: ఎన్నికలు అనగానే ఓటర్లకు, ఓట్లకు కూడా ప్రాధాన్యం ఉన్న విషయం అంతా ఇంతాకాదు. అప్పటి వరకు సాధారణ జీవితం గడిపిన పౌరుడు కూడా.. ఓటరు మహాశయుడిగా, ఓటరు దేవుడిగా మారిపోతాడు. అది ప్రజాస్వామ్య దేశాల్లో ముఖ్యంగా భారత్ వంటి అతి పెద్ద దేశాల్లో ఓటుకు ఉన్న వాల్యూ. ఇక, ఓటు హక్కు వినియోగించుకునే విధానాల్లోనూ మార్పులు వస్తున్న విషయం తెలిసిందే. అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకుని కేంద్ర ఎన్నికల సంఘం ఓటు హక్కును వినియోగించుకునే ప్రక్రియను ఇప్పటికి రెండు సార్లు మార్చింది. దీనిలో ఒకప్పుడు బ్యాలెట్ ఓటు ప్రక్రియ ఉండేది.

స్లిప్పులపై ఉన్న ఎన్నికల గుర్తుపై ముద్ర వేసి బ్యాలెట్ బాక్సులో వేసే విధానం. పంచాయతీల్లో ఇప్పటికీ ఈ విధానం అమలు అవుతున్నా.. సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం లేదు. దీని స్థానంలో ఈవీఎంలను తీసుకువచ్చారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా.. మిషన్‌పై ఉన్న బటన్‌లలో ఒక దానిని నొక్కి ఓటరు తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకునే విధానం. ప్రస్తుతం ఇదే దేశవ్యాప్తంగా అమలవుతోంది. అయితే..దీనిపై అనేక సందేహాలు, అనుమానాలు వస్తూనే ఉన్నాయి. కానీ.. ఎన్నికల సంఘం మాత్రం ఈవీఎంలలో ఎలాంటి దోషం లేదని చెబుతోంది. పైగా ఈవీఎంలను ఎవరూ హ్యాక్ చేయడం సాధ్యంకాదని ఇటీవల కొన్ని మాసాలకు ముందు సుప్రీంకోర్టుకు కూడా వివరించింది.అయినప్పటికీ.. అధికారం కోల్పోయిన వారు.. అధికారంలోకి వస్తామని ఆశలు పెట్టుకున్నవారు మాత్రం తరచుగా ఈవీఎంలపై నే విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో మరిన్ని మార్పుల దిశగా కేంద్ర ఎన్నికల సంఘం అడుగులు వేస్తోంది. ఓటు బేసే ప్రక్రియలో మరో మార్పు దిశగా అడుగులు వేసింది. ప్రస్తుతం రూపొందించిన ప్రత్యేకయాప్ ద్వారా ఓటర్లు తమ మొబైల్ ఫోన్ల నుంచే ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తోంది. ప్రత్యక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని.. దానిలో వివరాలు నమోదు చేయడం ద్వారా ఓటర్లుతమ ఓటు వేసే అవకాశం అందుబాటులోకి రానుంది.

**ప్రస్తుతానికి పరిమితంగా..**

తాజాగా ఎన్నిక లసంఘం రూపొందించిన ప్రత్యేక యాప్‌ను ఈ ఏడాది జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ప్రవేశ పెట్టనున్నారు. ఈ-ఓటింగ్‌లో పాల్గొనాలనుకునే వారికోసం %వ-చాజుజదీన=% యాప్‌ను రూపొందించారు. ఓటర్ ఐడీ, ఫోన్ నంబర్ సాయంతో ముందుగా ఇందులో రిజిస్టర్ చేసుకోవాలి. పోలింగ్ జరిగే రోజు నిర్దేశించిన సమయంలో ఎప్పుడైనా ఈ యాప్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. సీ-డాక్ సంస్థ అభివృద్ధి చేసిన ఈ యాప్ అందుబాటులోకి వచ్చింది. కాగా.. ఒక మొబైల్ ఫోన్ నుంచి కేవలం ఇద్దరు ఈ-ఓటర్లు మాత్రమే ఓటు వేసే వీలుంటుందని బీహార్ అధికారులు తెలిపారు. ఈ ప్రక్రియ సక్సెస్ అయితే.. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి.. లేదా ఈ లోగా జరిగే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ మొబైల్ ఓటింగ్ విధానం అందుబాటులోకి తీసుకువస్తారు. ఓటు వేసిన తర్వాత..ఎవరికి ఓటు వేశారనేది పీడీఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

# సెంచరీతో చెలరేగిన స్మృతి మంధాన.. ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌లో టీమిండియా బోణీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్న ఇండియా విమెన్స్‌జట్టు.. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో బోణీ చేసింది. బ్యాటింగ్‌లో వైస్ కెప్టెన్ స్మృతి మంధాన (62 బాల్స్‌లో 15 ఫోర్లు, 3 సిక్స్‌లతో 112), హర్లీన్ డియోల్ (23 బాల్స్‌లో 7 ఫోర్లతో 43), బౌలింగ్‌లో శ్రీ చరణి (4/12) చెలరేగడంతో.. శనివారం జరిగిన తొలి మ్యాచ్‌లో ఇండియా 97 రన్స్ తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. దీంతో సిరీస్‌లో 1-0 లీడ్‌లో నిలిచింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇండియా 20 ఓవర్లలో 210/5 స్కోరు చేసింది. తర్వాత ఇంగ్లండ్ 14.5 ఓవర్లలో 113 రన్స్‌కే కుప్పకూలింది. కెప్టెన్ సివర్ బ్రంట్(42 బాల్స్‌లో 10 ఫోర్లతో 66) టాప్ స్కోరర్. సమయోచితంగా రాణించిన ఇండియా బౌలర్లు ఇంగ్లండ్ లైనప్‌ను పేకమేడలా కూల్చారు. దీంతో ఆర్లాట్ (12), బ్యూమోంట్ (10)తో సహా అందరూ ఫెయిలయ్యారు. ఇన్నింగ్స్?లో 8 మంది సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితం కావడంతో ఇంగ్లండ్ ఏ దశలోనూ కోలుకోలేకపోయింది. దీప్తి శర్మ, రాధా యాదవ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. మంధానాకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. ఇరుజట్ల మధ్య రెండో టీ20 మంగళవారం బ్రిస్టల్?లో జరుగుతుంది.

**ఓపెనర్లు అదుర్స్..**

ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఇండియాకు ఓపెనర్లు షెఫాలీ వర్మ (20), మంధాన అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. ఎదుర్కొన్న తొలి బాల్‌ను బౌండ్రీగా మల్చిన మంధాన ఇంగ్లిష్ బౌలింగ్‌ను చితక్కొట్టింది. రెండో ఓవర్‌లో రెండు ఫోర్లు కొడితే, తర్వాతి ఓవర్‌లో షెఫాలీ రెండు బౌండ్రీలు రాబట్టింది. నాలుగో ఓవర్‌లో మూడు ఫోర్లతో మంధాన 14 రన్స్ చేయగా, తర్వాతి రెండు ఓవర్లలో 9 రన్సే వచ్చాయి. దీంతో పవర్‌ప్లేలో ఇండియా 47/0 స్కోరు చేసింది. ఏడో ఓవర్‌లో గేర్ మార్చిన మంధాన రెండు సిక్స్‌లు, షెఫాలీ ఫోర్ బాదింది.

ఆ వెంటనే మరో రెండు ఫోర్లతో మంధాన 27 బాల్స్‌లో ఫిఫ్టీ పూర్తి చేసింది. అయితే 9వ ఓవర్‌లో షెఫాలీ ఔట్ కావడంతో తొలి వికెట్?కు 77 రన్స్ పార్ట్‌నర్‌షిప్ ముగిసింది. ఈ దశలో వచ్చిన హర్లీన్ డియోల్ కూడా బ్యాట్ ఝుళిపించింది. వరుసగా నాలుగు ఫోర్లతో టచ్‌లోకి వచ్చింది. దాంతో ఫస్ట్ టెన్‌లో ఇండియా 98/1 స్కోరుతో నిలిచింది. 11వ ఓవర్‌లో మంధాన సిక్స్‌తో మరింత జోష్ పెంచగా, 12వ ఓవర్‌లో డియోల్‌ఇచ్చిన క్యాచ్‌ను వ్యాట్-హాడ్జ్ జారవిడిచింది. అయినప్పటికీ వికెట్ల మధ్య వేగంగా రన్స్ తీస్తూ రన్‌రేట్‌ను పెంచారు.

14, 15వ ఓవర్‌లో మంధాన నాలుగు ఫోర్లు కొట్టడంతో స్కోరు 160/1కి పెరిగింది.

16వ ఓవర్‌లో రెండు ఫోర్లు కొట్టిన మంధాన 51 బాల్స్‌లో సెంచరీ అందుకుంది. టీ20ల్లో ఆమెకు ఇది తొలి సెంచరీ కావడం విశేషం. కానీ ఇదే ఓవర్‌లో డియోల్ ఔట్ కావడంతో రెండో వికెట్‌కు 94 రన్స్ పార్ట్‌నర్‌షిప్ ముగిసింది. మూడు ఫోర్లతో ఖాతా తెరిచిన రిచా ఘోష్ (12)తో పాటు జెమీమా రోడ్రిగ్స్ (0)ను 18వ ఓవర్‌లో లారెన్ బెల్ (3/27) పెవిలియన్‌కు పంపింది. లాస్ట్ ఓవర్‌లో మరో ఫోర్ కొట్టి మంధాన ఔటైనా స్కోరు రెండొందలు దాటింది.

**సంక్షిప్త స్కోర్లు**

ఇండియా: 20 ఓవర్లలో 210/5 (మంధాన 112, హర్లీన్ డియోల్ 43, లారెన్ బెల్ 3/27). ఇంగ్లండ్: 14.5 ఓవర్లలో 113 రన్స్ ఆలౌట్ (సివర్ బ్రంట్ 66, శ్రీ చరణి 4/12).

# కోహ్లీ అద్భుతం.. కానీ అతడే అసలైన గేమ్ ఛేంజర్: టీ20 ఫైనల్‌పై రోహిత్

**టీ20 ప్రపంచకప్ ఫైనల్ ఒత్తిడిపై నోరు విప్పిన రోహిత్ శర్మ**

**మూడు వికెట్లు పడగానే డగౌట్‌లో కంగారుపడ్డానని వెల్లడి**

**కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆదుకున్నాడని ప్రశంస**

**అక్షర్ పటేల్ ఇన్నింగ్సే మ్యాచ్‌ను మలుపు తిప్పిందని స్పష్టం**



**హైదరాబాద్ పెన్ పవర్:** సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజున దక్షిణాఫ్రికాను చిత్తు చేసి, టీమిండియా రెండోసారి టీ20 వరల్డ్‌కప్ 2024ను ముద్దాడిన విషయం తెలిసిందే. దక్షిణాఫ్రికాతో జరిగిన హోరాహోరీ పోరులో భారత జట్టు విజయం సాధించింది. అయితే, ఆ మ్యాచ్‌లో టీమిండియా ఇన్నింగ్స్ ఆరంభంలోనే తాను, రిషబ్ పంత్, సూర్యకుమార్ యాదవ్ వంటి కీలక బ్యాటర్లు పెవిలియన్ చేరినప్పుడు డగౌట్‌లో తాను తీవ్రమైన కంగారుకు గురయ్యానని అప్పటి కెప్టెన్ రోహిత్ శర్మ తాజాగా వెల్లడించాడు. క్లిష్ట పరిస్థితుల్లో విరాట్ కోహ్లీ, అక్షర్ పటేల్ నిర్మించిన కీలక భాగస్వామ్యమే జట్టును తిరిగి రేసులోకి తెచ్చిందని హిట్‌మ్యాన్ ప్రశంసించాడు. స్టార్ స్పోర్ట్స్‌తో మాట్లాడుతూ రోహిత్ శర్మ ఆనాటి ఒత్తిడిని గుర్తుచేసుకున్నాడు. "మేం ముందుగా మూడు వికెట్లు కోల్పోయిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో తీవ్రమైన ఆందోళన నెలకొంది. నేను చాలా కంగారుపడ్డాను. సౌకర్యంగా అస్సలు లేను. మేమే దక్షిణాఫ్రికాను మ్యాచ్‌లోకి ఆహ్వానించామని భావించాను" అని తెలిపాడు. ఆ సమయంలో క్రీజులో ఉన్న కోహ్లీ అద్భుతంగా ఆడాడని కొనియాడాడు. టోర్నమెంట్ ఆసాంతం పెద్దగా రాణించకపోయినా ఫైనల్లో తన అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చాడని అన్నాడు."ఏ క్రికెటర్ అయినా తొలి ఓవర్లోనే మూడు బౌండరీలు కొడితే మంచి ఆరంభం లభించినట్లే. అది చాలా ఒత్తిడిని తగ్గిస్తుంది. విరాట్‌కు కూడా అదే జరిగింది. ఎన్నో ఏళ్లుగా భారత్ తరఫున ఆడుతున్న అనుభవం అతనికి ఉంది. భావోద్వేగాలను, ఆలోచనలను నియంత్రించుకుని, వర్తమానంలో ఎలా ఉండాలో అతనికి తెలుసు. 'ఈ రోజు నేను ఏకాగ్రతతో ఆడాలి' అని అతను బలంగా అనుకుని ఉంటాడు. అందుకే అంత అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు" అని రోహిత్ వివరించాడు.అయితే, కోహ్లీ ఇన్నింగ్స్ మ్యాచ్‌కు కీలకంగా నిలిస్తే, అక్షర్ పటేల్ ఆడిన ఇన్నింగ్సే గేమ్‌ను మలుపు తిప్పిందని రోహిత్ అభిప్రాయపడ్డాడు. "అక్షర్ ఇన్నింగ్స్ గురించి ఎక్కువ మంది మాట్లాడటం లేదు. కానీ, అదే అసలైన గేమ్ ఛేంజర్. ఆ దశలో 31 బంతుల్లో 47 పరుగులు చేయడం చాలా కీలకం. మాకు ఒక ఎండ్‌లో చివరి వరకు నిలిచే బ్యాటర్ అవసరం కాగా, విరాట్ ఆ పాత్రను అద్భుతంగా పోషించాడు. ఆ తర్వాత వచ్చిన శివమ్, అక్షర్, హార్దిక్ తమ వంతు పాత్ర పోషించడంతో మేం మంచి స్కోరు సాధించగలిగాం" అని రోహిత్ చెప్పుకొచ్చాడు.ఇక, ఈ ఫైనల్ మ్యాచ్‌లో కోహ్లీ 59 బంతుల్లో 76 పరుగులు చేసి జట్టుకు అండగా నిలిచాడు. ఈ చారిత్రక విజయం తర్వాత గంటల వ్యవధిలోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్‌కు తమ రిటైర్మెంట్ ప్రకటించగా, ఆ మరుసటి రోజు రవీంద్ర జడేజా కూడా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే.

# దగ్గుబాటి రానా సంపదలు ఆర్జన విలువ?



ఫ్రెంచ్ అమ్మాయి మేకప్‌లో అవ్నీత్ కౌర్



రానా దగ్గుబాటి.. టాలీవుడ్ లో రేర్ ట్యాలెం ట్. నటు డు.. నిర్మాత.. స్టూడియో యజమాని.. హోస్ట్.. క్రియేటర్.. పరోపకారి.. ఇలా విభిన్న కోణాల్లో అతడిని చూడొచ్చు. అతడు ఇప్పటికే 15 సంవత్సరాల కెరీర్ ని పూర్తి చేసాడు. ఇన్నేళ్లలో రానా సంపాదన ఎంత ఉంటుంది? అంటే సినిమాలు, బుల్లితెర హోస్టింగ్ సహా పలు వ్యాపార మార్గాల ద్వారా అతడు సుమారు 150 కోట్లు పైగా ఇండివిడ్యువల్ గానే సంపాదించాడని ఒక అంచనా. లెజెండరీ తాత దగ్గుబాటి రామానాయుడు సంపాదించినది.. డాడ్, అగ్రనిర్మాత డి.సురేష్ బాబు సంపాదించినది అతడు వృధా చేయలేదు. వారు ఇచ్చిన వందల కోట్ల ఆస్తులకు తన సంపాదనను అదనంగా జోడించాడు. ఇప్పటికి రానా పేరున ఏకంగా 150 కోట్ల విలువ చేసే ఆస్తులు ఉన్నాయిని టాక్ వినిపిస్తోంది. ఒక గొప్ప కుటుంబ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చి ఈ స్థాయికి ఎదిగాడు అంటూ ఆసక్తికర చర్చ సాగుతోంది.

ఇటీవల సినిమాల పరంగా స్లో అయిన రానా తన బాబాయ్ విక్టరీ వెంకటేష్‌తో కలిసి %-%రానా నాయుడు సీజన్ 2%-% సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఇకపోతే రానా ఏడాదికి రూ.6-8 కోట్ల మినిమం వార్షికాదాయం ఆర్జిస్తున్నాడనేది ఒక సర్వే. అతడు అంతకంతకు తన ఆదాయ మార్గాల్ని పెంచుకుంటున్నాడు. వ్యాపారాలు, వాణిజ్య ప్రకటనల రూపంలో ఆర్జన పెంచుకుంటున్నాడు. 2010లో - లీడర్ - చిత్రంతో కెరీర్ ప్రారంభించి ఈ పదిహేనేళ్లలో అతడు సాధించిన ఘనత ఇది. సొంత ఇల్లు, లగ్జరీ కార్లు అతడి సొంతం. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో 45 కోట్ల ఖరీదైన సొంత ఇల్లు ఉంది. ఈ ఇంట్లో ఒక సెక్షన్ ని ఇటీవల రెస్టారెంట్ గా కూడా మార్చారని కథనాలొచ్చాయి. ఇక 2.73కోట్ల విలువ చేసే మెర్సిడెస్ బెంజ్ ఎస్-క్లాస్, అలానే 1.32కోట్ల విలువ చేసే బీఎండబ్ల్యూ 7 సిరీస్ కార్ అతడి సొంతం. అతడు వాడే వాచ్ ల ఖరీదు లక్షల్లోనే. హ్యూబ్లోట్ మెక్సికన్ బ్రాండ్ వాచ్ ఖరీదు 8.16లక్షలు.. అలాగే టీఏజీహ్యూర్ గ్రాండ్ ప్రిక్స్ వాచ్ ఖరీదు 3.25లక్షలు.. ఉంటుంది. అలాగే అతడి వద్ద ఖరీదైన వస్తువులు ఇంకెన్నో ఉన్నాయి. రానా తన ఫిలింనగర్ ఇంట్లోనే బాల్యం అంతా గడిపాడు. ఇక ఈ ఇంటిలో ప్రారంభించిన రెస్టారెంట్ డిజైనర్ లుక్ తో ఎంతో శోభాయమానంగా ఉంటుంది. ఆశ్రిత దగ్గుబాటి యూట్యూబ్ ఛానల్ ఇన్ఫినిటీ ప్లాటర్‌లో షేర్ చేసిన పాత వీడియోలో, రానా తన బాల్యంలోని కొన్ని అందమైన జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఈ ఇంటికి సంబంధిం చిన చాలా వివరాలు అందించిన సంగతి తెలిసిందే. ఇక రానాకు హైదరాబాద్‌తో పాటు, ఈ రెస్టారెంట్‌కు గోవాలో మరొక శాఖ ఉంది.

**తాత నుంచి వారసత్వ సంపద?**

మరోవైపు రానా తండ్రి దగ్గుబాటి సురేష్ బాబు, తాత రామానాయుడు ద్వారా భారీ ఆస్తులు సంక్రమించనున్నాయి. వీటి విలువ వేల కోట్లు అనే టాక్ ఉంది. వీటిలో హైదరాబాద్ రామానాయుడు స్టూడియోస్, నానక్ రామ్ గూడ స్టూడియోస్ (రియల్ వెంచర్లు ఇక్కడ ప్లాన్ చేసారని టాక్ వచ్చింది), అలాగే సొంత థియేటర్లు, భారీగా హైదరాబాద్ ఔటర్ లో స్థలాలు, విశాఖలో ఆస్తులు, పలు రియల్ వెంచర్లలో అపార్ట్ మెంట్లు వగైరా సంపదల గురించి చాలా చర్చ సాగుతోంది.



రాషా తడాని స్టైలిష్ వీకెండ్ లుక్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com